

స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు కాకినాడలోని 3వ ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో ఏర్పాట్లను సోమవారం పరిశీలిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా తదితరులు -3లో

ఈ పాపకు దిక్కెవరు ?

దివ్యాంగురాలైన చిన్నారిని వదిలేసి కాలువలో దూకిన దంపతుల్లో భార్య మృతదేహం లభ్యం, భర్త గల్లంతు



అనాథగా మారిన చిన్నారి

-12లో

ఈనాడు
తూర్పుగోదావరి
మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

ముహూర్తం నేడే

- పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఒక మోటారుతోనే నీటి విడుదలకు అవకాశం
- ఎడమ ప్రధాన కాలువకు గోదావరి జలాలు చేరడంపై అనుమానం
- యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్న యంత్రాంగం





పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద సిద్ధమవుతున్న శిలాఫలకం

ఈనాడు, రాజమహేంద్రవరం

గోదావరి జలాలను ఏలేరులో అనుసంధానం చేసి మొదటి విడతలో మెట్ట రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో చేపట్టిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. ఈ పథకానికి ప్రారంభం నుంచి పలు అడ్డంకులు ఎదురైనా నిర్దేశించిన తేదీ నాటికి ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. పథకం తొలుత అనుకున్న లక్ష్యాన్ని అందుకోలేక పోయినా నీటి విడుదలకు ప్రాథమిక దశను అధిగమించింది. వాస్తవానికి నాలుగు మోటార్లతో 1,400 క్యూసెక్కుల నీటిని తరలించాలని భావించారు. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో వారం రోజుల కిందట నిర్ణయించిన లక్ష్యం ప్రకారం ఆగస్టు 15 నాటికి రెండు మోటార్ల ద్వారా 700 క్యూసెక్కుల జలాలను పోలవరం ఎడమ కాలువ వద్ద విడిచిపెట్టాలని సంకల్పించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల నిర్వహణకు నెలకొన్న అడ్డంకులతో ప్రస్తుతానికి ఒక మోటారు మాత్రమే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రాజెక్టుకు బీహెచ్ఈఎల్ ద్వారా రావాల్సిన మోటార్లు సకాలంలో రాక పోవడంతో హంద్రీ-నీవా ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న రెండు మోటార్లను తాత్కాలికంగా వినియోగించేందుకు తెప్పించారు. ఆదివారం సాయంత్రానికి ఒక మోటారును అమర్చి సోమవారం దానిని తనిఖీ (డ్రై ట్రయల్ రన్) చేపట్టారు. రెండో మోటారు సోమవారం ఉదయానికి పురుషోత్తపట్నం చేరింది. దీనికి సంబంధించిన పంపును అమర్చే పనులను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. మోటారును మంగళవారం ఉదయానికి సిద్ధం చేస్తామని అధికారులు చెబుతున్నా దానిని వినియోగంలోకి తీసుకొచ్చే అవకాశాలు కనిపించడం లేదు. గతంలో నిర్ణయించిన తేదీ ప్రకారం ప్రస్తుతం ఒక మోటారును అయినా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పురుషోత్తపట్నం ప్రాంతంలో ఆదివారం భారీ వర్షం కురవడంతో మోటార్ల నుంచి వచ్చే నీటిని తీసుకెళ్లే గొట్టాలకు నీరు చేరడంతో రామవరపు ఆవ సమీపంలో అయిదో కిలోమీటరు నుంచి ఆరో కిలోమీటరు వరకు పలు చోట్ల సుమారు 10 మీటర్ల మేర అతుకులు (వెల్డింగ్ పనులు) సోమవారం సాయంత్రానికి పూర్తి కాలేదు. 10.10 కిలో మీటర్ల మేర ఉన్న పైపులైనులో దాదాపు 60 ప్రాంతాల్లో జాయింట్లకు వెల్డింగ్ చేయాల్సి ఉంది. రాత్రి 10 గంటల వరకు 15 చోట్ల ఈ పనులు పూర్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నానికి పనులన్నీ పూర్తి చేయాలని నిర్ణయించినా ఏమేరకు సఫలీకృతం అవుతారన్నది ప్రశ్నార్థకంగానే ఉంది.



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సోమవారం పర్యవేక్షిస్తున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి తదితరులు

వర్షం పడితే గండికోటలో సీఎం పర్యటన అనుమానమే...

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ప్రణాళిక ప్రకారం తొలుత పురుషోత్తపట్నం వద్ద మోటార్లను ప్రారంభించి తరువాత గండికోట వద్ద డెలివరీ పాయింట్ వద్దకు వెళ్లాలి. అయితే మంగళవారం వర్షం కురిస్తే ముఖ్యమంత్రి గండికోట పర్యటన రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై పోలీసు ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యమంత్రి భద్రత అధికారులు సైతం స్థానిక పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారు. వర్షం పడితే **(మిగతా 7లో)**



ఎత్తిపోతల పథకం హెడ్‌వర్క్స్ నుంచి గోదావరి నది గట్టు వరకు యంత్రాలతో మట్టి తవ్వకాలు

వేడెక్కిన రాజకీయం

- కాకినాడ నగరపాలక ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణకు మరో రెండు రోజులే గడువు
- అభ్యర్థులకు నచ్చజెప్పడంలో తెదేపా నేతల నిమగ్నం
- వైకాపాలో కొలిక్కిరాని కసరత్తు
- తొమ్మిది డివిజన్లకు భాజపా అభ్యర్థుల ఖరారు

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో ప్రధాన పార్టీల్లో రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే ఒక్కో డివిజన్‌కు ఆయా పార్టీల తరపున నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులతో ఉపసంహరణలు చేయించడంపై నేతలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ సందర్భంగా కొందరు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణకు అంగీకరించక పోవడంతో ఆయా పార్టీల్లో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇప్పటికే 34 డివిజన్లకు అభ్యర్థులను ప్రకటించిన తెలుగుదేశం నేతలు ఆయా చోట్ల పార్టీ తరపున నామినేషన్లు వేసిన ఇతర **(మిగతా 7లో)**

CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్ర॥ Cell: 91548 29851.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

WANTED

ఫిజికల్ షేర్లు, డిలిస్టెడ్ షేర్లు, ఇండోపిల్ ఇండస్ట్రీస్ షేర్లు కొనబడును. Contact Cell: 97048 72920.

BEAUTY PERSONAL CARE

BEAUTY TRAINING: మేకప్ ట్రైనింగ్ క్లాస్ రూ. 250 మాత్రమే. రిజిస్ట్రేషన్ కొరకు: 93911 26969. 10 am - 7 pm time to call.

COMPUTER EDUCATION

ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు. కోర్సులు: Tally, DTP, M.S.Office, CTTC, PGDCA, ట్రైనింగ్ కోసం అడ్మిషన్లు జరుగుచున్నవి. స్వర్ణాంధ్ర కంప్యూటర్స్, కొండయ్యపాలెం, Opp: SBI, Kkd, ✆ 98496 54445.

EDUCATION

Direct One Sitting 10th Class, Inter, B.Com, B.Sc, BBA, MA, B.Ed, MBA (Ent). Vizag Cont: ✆ 7032836573.

S.V.J. AGL Polytechnic College Kaviti - Srikakulam. Seats Available AGL DIP (AD) we need English Lecturer. Cont: 9440212469.

DISTANCE EDUCATION

ONE SITTING/ Year wise 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Diploma, B.Tech. SV, Rjy. ✆ 78424 24824, Kkd: 96662 42513.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

MARRIAGE SERVICES

38, BC కులమునకు చెందిన వధువు (రెండవ పెళ్ళి)నకు ఉద్యోగం/వ్యాపారం చేయుచున్న తగిన వరుడు కావలెను. (నో బ్రోకర్స్). ✆ 90528 67320, Kkd.

REAL ESTATE

FLAT FOR SALE

3B/R E/F 1600 Sft 5th Floor Vidyanagar, Rajahmundry with Car Parking Airport Road, Loan Available. ✆ 9666443677

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

రాజమండ్రికి 17 కి.మీ. దగ్గర చక్రద్వారబంధంలో 2 BHK ఫ్లాట్ 930 Sft. 16 ల॥, 1005 Sft. 18 ల॥, 3 BHK 1375 Sft. 22 ల॥, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 92904 28290.

28 లక్షలకే 2BHK Flat. కాకినాడ, వలసపాకల, కాకినాడ పబ్లిక్ స్కూల్ ఎదురుగా శ్రీ స్వాతి రాయల్ హైట్స్‌నందు Flats అమ్మబడును. ✆ 99086 21111, 76610 28222, 98496 36667.

రాజమండ్రి, బొమ్మూరు A-1 రెస్టారెంట్ ఎదురుగా ఉన్న రోడ్, నవభారత్‌నగర్‌లో సన్‌రైజ్ రెసిడెన్సీ నందు 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 91776 73666, 78934 44693.

HOUSE FOR SALE

బిల్డింగ్స్ ఫర్ సేల్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు ఆఫర్ రాజమండ్రి ఈస్ట్ రైల్వేస్టేషన్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ 4 పోర్షన్స్ రేకుల షెడ్ అమ్మకం 60 అ॥ రోడ్డులో & హుకుంపేట, బొమ్మూరు, రాజవోలులలో ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం కలవు.

97019 24742
93466 94582

RJY, కొంతమూరు SBI వెనుక 182 గజాల W/F, 3 BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ (టేకు గుమ్మాలు, కిటికీలు) రెడీ టు ఆక్యుపై అమ్మకం. ✆ 95818 58888, 85558 76222.

RJY-3 Km బెస్ట్‌ప్రైస్ నుండి పిడింగొయ్యి రోడ్డులో నూతనంగా నిర్మించిన 184 చ॥గ॥ 2 BHK, E/F ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకమునకు కలవు. సెల్: 98855 66143/ 98496 08987.

కేవలం 16.90 లక్షలకే సొంత ఇల్లు

25 సం॥లు అనుభవం కలిగి వందలాది మందికి సొంత ఇంటి కలను నిజం చేసి ఈ రోజు మాచే నూతనంగా గోకవరంలో ప్రారంభించిన సాయి ప్రియాంక టౌన్‌షిప్ నందు తారురోడ్లు, ఎలక్ట్రిసిటీ, CC డ్రెయిన్స్, గ్రీనరీ మరియు ఫెన్సింగ్‌తో కూడిన కాంపౌండ్ వాల్ మొదలగు అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేయబడిన వెంచర్ నందు 100% వాస్తుతో మీ సొంత ఇంటి కలను నిజం చేసుకోండి.

సాయి ప్రియాంక హౌసింగ్ ప్రాజెక్ట్స్ (ప్రై) లిమిటెడ్
ISO 9001:2008 Certified Company
Contact: 93917 07122
85000 58702, 0883-2448500

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్ సదుపాయంతో కలవు. (వెంచర్ క్లోజింగ్ ఆఫర్). ★ మొదటి 10 మంది కస్టమర్స్‌కు 4 గ్రా॥ గోల్డ్ క్వాయిన్ ఉచితం. ✆ 93901 15555, 73829 28298.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 95057 22843.

స్థలములు అమ్మకం

రామేశ్వరం నుండి మాధవపట్నం మీదుగా కాకినాడకు వెళ్ళు దారి రామేశ్వరంలో మెయిన్‌రోడ్‌ను ఆను కుని మూడు బిట్లు Plot Nos. 3,4,5మొత్తం 735 చ.గజాలు స్థలము. అమ్మకమునకు కలవు. మధ్యవర్తులు లేరు.
డైరెక్ట్ Contact:
82470 63661

AP రాజధానిలో SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎ. గేటెడ్ కమ్యూనిటీ "శ్రీసిటి" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర: 094904 50177.

ఆంధ్రారాజధాని అమరావతికి 5kms దూరంలో CRDA అప్రూవల్ ఎక్స్‌ప్రెస్ హైవే & IRR ఆనుకొని వెంచర్లు కలవు. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9951365143

గజం 3,500/- మాత్రమే. DTCP లేఅవుట్‌లో L.P. నెం.83/15, 20 ఎ॥ వెంచర్‌లో 60 Ft. మెయిన్‌రోడ్ ఫేసింగ్ కమర్షియల్ సైట్స్ Kkd - Rjy ADB రోడ్‌లో, ఆదిత్య, ప్రగతి ఇంజినీరింగ్ కాలేజీల దగ్గరలో. సైట్ విజిట్‌కై: 70136 94484.

RJY పరిధిలో "దివాన్‌చెరువు", రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు, 100% లోన్ సౌకర్యం, Spot రిజిస్ట్రేషన్‌కు కలవు. సెల్: 98668 61196.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

కాకినాడ, తిమ్మాపురం సతీష్ చంద్రనగర్ వెనుక ఆదర్శనగర్ S/Fలో 300 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. ★ నో బ్రోకర్స్ ★ Cont: 096206 00023.

రాజమండ్రి – కోలమూరు, లారల్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా 111 చ॥గ॥ (25x40) E&W స్థలాలు & మండపేట - బ్యాంక్ కాలనీలో W/F 112 చ॥గ॥ (26x39) స్థలం అమ్మబడును. ✆ 97038 93333 & 97032 85353.

స్థలం / మేడ అమ్మకం

రాజమండ్రి, దానవాయిపేట పోస్టాఫీసు వీధిలో వెస్ట్ ఫేసింగ్ 418 చ॥గ॥ ఇంటి స్థలం మరియు దానవాయిపేట చిన్న ఆంజనేయస్వామి గుడివీధిలో వెస్ట్‌ఫేసింగ్ 335 చ॥గ॥లలో (ఇండిపెండెంట్ హౌస్) మేడ అమ్మకమునకు కలవు.

93932 33366

LEASE/RENT

RJY, దివాన్‌చెరువు కొత్త హైవేకి చేర్చి దాబాలకు గాని, గొడౌన్లకు గాని అనుకూలంగా ఉన్న షెడ్స్ వాటర్, కరెంట్ సౌకర్యాలతో లీజుకు కలవు. Cell: 99496 65045.

REPAIRS

74163in LCDలు A/cలు ఫ్రిజ్‌లు, మైక్రోఓవెన్స్ అన్ని కంపెనీల సీనియర్ టెక్నీషియన్‌తో మీఇంటి వద్దనే రిపేరు Specialist: LED, LCDలు గ్యారంటీగా చేయబడును, బాలాజీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036.

TO-LET

TOLET Ind. House With Woodwork Near Boat Club Opp. Ashram Public School, KKD.Cont: 9949614555/ 9550326778.

COMMERCIAL

రాజమండ్రి, ఆర్యాపురం గాంధీ బొమ్మ దగ్గర వ్యాపారాలకు, గొడౌన్‌కు గాని, హాస్పిటల్స్‌కు గాని అనుకూలమైన అన్ని వసతులు గల G+1 బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 93979 03331.

కాకినాడ మెయిన్‌రోడ్, విజయలక్ష్మీ హాస్పిటల్ సెంటర్, లెనిన్ క్లబ్ షోరూం ప్రక్కన 10x14 సైజ్‌గల రెండు షాపులు, గంజాం వారి వీధిలో ఉషా కంపెనీ ఎదురుగా 10x25 సైజ్‌లో ఒక షాపు అద్దెకు కలవు. ✆ 93966 66649, 77998 35556.

JOBS

Urgently Require: (1) Retired M.R.O/ R.D.O for Office Works (2) Draftsmen/ Surveyors having Exp. in Land Surveys, Rural Network Roads & Deal with Panchayatraj/ R&B Departments (3) Project Engineers having Diploma/ Engineering Passed in Civil/ Mechanical with Relevant Exp E.Mail: jobs@hindustanlng.com and jobs@vfcl.co & Send hard Copy to A.O, Konaseema Gas Power Ltd, Deverapalli (Vi) Ravulapalem. EG Dist ✆ 9492427526.

Sree Satyanarayana Spinning Mills Ltd. Tanuku. Needs M.Com With 15/20/25 Yrs. Experience as A.O/A.M/G.M (F&A). sssmills.tanuku@gmail.com

Wanted Teachers to teach LKG to X all Subjects (EM & TM), Qly: Degree, Salary: Rs.5,000/- P.M. New Life School, Kakinada, ✆ 99484 40448.

Wanted Sales Manager & Field Officers for Reputed Ice Cream Mfrs. in AP, Min 6 Months Exp. Attractive Salary + Incentives. ✆ 98485 59660.

Wanted Marketing Executives in Kakinada and Rajahmundry for Bliss Ice Creams. Attractive Packages and work schedule. Contact: Bliss Ice Creams, Cell: 83328 47110.

Wanted Male Staff (Local only) at Indian Motors, Autonagar, Rajahmundry. Age: 18 - 25, Qul: Min 10th Pass. Cell: 99499 24224.

ఉద్యోగ అవకాశములు. C, Java, Net, Web Designing, Autocad, Tally, Android, MCITP, CCNA, Hardware & Networking కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలు. ISAN, Kkd. సెల్: 91777 89444.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000-16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

ఆడ వంటమనిషి కావలెను. కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లోనే ఉంటూ అన్ని రకముల టిఫిన్స్, వెజ్, నాన్‌వెజ్ వంటలు రుచికరంగా చేయగల్గిన ఆడ వంటమనిషి (40 సం॥లు, ఆపైన గల) కావలెను. జీతం: 10,000 + ఉచిత వసతి, భోజనం, + మెడికల్ ఇన్సూరెన్స్, ప్రతీ సంవత్సరం జీతం 2000/- లు పెంచబడును. సంప్ర: ✆ 99514 14512/ 98480 14512.

Wanted Accountants: రియల్ ఎస్టేట్ రంగంలోనే సంచలనం సృష్టిస్తూ రాజమండ్రి - విజయవాడలలో అనేక వెంచర్లు, అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్న రాకీ అవెన్యూస్‌లో పనిచేయుటకు కనీసం 10 సం॥లు అనుభవం మరియు అర్హత గల 1) సీనియర్ అకౌంట్స్ మేనేజర్-1, 2) మేనేజర్ అకౌంట్స్-1, 3) అకౌంటెంట్స్-2, 4) అసిస్టెంట్ అకౌంటెంట్స్-2 కావలెను. మంచి జీతం. సెల్: 77025 95588, 77029 15577.

విశాఖపట్నంలో స్వీట్‌షాపులో పనిచేయుటకు (Male) హోమ్‌ఫుడ్ మాస్టర్, హెల్పర్స్ సేల్స్‌మెన్స్ కావలెను. Contact: 9491862379.

రాజమండ్రి, ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు అనుభవంగల బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి సెల్: 85019 45555.

తాళ్ళరేవు మండలం, కోరంగి శ్రీవెంకటేశ్వర ప్రయివేట్ I.T.I. నందు పనిచేయుటకు ఇన్‌స్ట్రక్టర్స్ కావలెను. అర్హత: B.Tech/ డిప్లొమా/ D.M.E/ E.E.E. అభ్యర్థులు సంప్ర: 99492 15447.

రాజమండ్రి ప్రకాష్‌నగర్‌లోగల ప్రముఖ హాస్పిటల్‌నందు పనిచేయుటకు నర్సింగ్‌స్టాఫ్ కావలెను. Cont: Ph: 0883-2446078/ 79.

RJY GSL ఎదుట రోడ్‌లో NH5కి అతి సమీపంలో క్లియర్‌టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో ప్రారంభంకానున్న మా నూతన వెంచర్‌కు జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) టెలికాలర్స్ కావలెను. సెల్: 90306 60999.

కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య హాస్పిటల్ పక్కన ఆరోగ్య మెడికల్స్‌కు సీనియర్ సేల్స్‌మేన్స్, సేల్స్ ఉమెన్స్ కావలెను. సీనియారిటీకి తగ్గ జీతం. డా॥ చిన్నిబిల్లి సత్యనారాయణ, ఫోన్: 0884-2346677.

కాకినాడలో ప్రముఖ ద్విచక్ర వాహన ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ రిప్రజెంటేటివ్స్, ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్, అనుభవంగల డ్రైవర్లు కావలెను. Cont: 91773 52216, 99663 65616.

Foton Decors సంస్థలో అమలాపురం నందు పనిచేయుటకు టూవీలర్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. ✆ 98859 99787.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 8 వేలు, భో+వసతి ఫ్రీ. సం॥ పాస్టర్ శామ్యేల్. ✆ 95736 02911/ 83418 26233.

కాకినాడ గెస్ట్‌హౌస్‌లో (లాడ్జ్‌లో) పనిచేయుటకు సూపర్‌వైజర్ మరియు రూమ్ బాయ్స్ కావలెను. వసతి మరియు భోజనం కల్పించబడును. Cont: 94413 35999.

ప్రముఖ లి॥ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్, మార్కెటింగ్ మెంబర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఎలెవెన్స్ కలవు. సంప్ర: 70138 23747, 91544 09569, 77022 39469.

రాజమండ్రి, లాలాచెరువులో కార్ గ్యారేజిలో పనిచేయుటకు సీనియర్ మెకానికర్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 91105 33177.

ప్రముఖ కొరియర్ DTDC కంపెనీ SFలో డే&నైట్ షిఫ్ట్‌లో పనిచేయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను. Quf: 10th/ ఇంటర్. రాజమండ్రి, ✆ 91000 25229, 91770 08710.

AIRTEL **ఆఫీస్‌లో** టీమ్ లీడర్స్(F), టెలికాలర్స్(F) 10 మంది కావలెను. జీతం + ఇన్సెంటివ్స్. ఇంటర్వ్యూ: 15-19, 10 am - 6 pm. అపోలో పైన, బిజిలి వాటర్ ఎదుట, కోరుకొండ రోడ్, Rjy, ✆ 95731 69089.

ఏ బాధ్యతలు లేనివారు ఇళ్ళలోపని, వంటపని, వృద్ధులను చూడడానికి 25-50 సం॥ లోపు స్త్రీలు ఆధార్‌కార్డుతో సంప్ర: విజయవాడ, జీతం: 8,000/- ✆ 91335 68881.

రాజమండ్రిలో స్టార్ హోటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డు కావలెను. జీ: 6000 + భోజనం + రూం, డ్యూటీ 8 గం॥ సంప్ర: 99084 60682 & 90526 62447.

ప్రముఖ MNC కంపెనీలో పార్ట్‌టైమ్ జాబ్స్ కలవు. పాన్‌కార్డ్ కంపల్‌సరి. సాలరీ + కమీషన్, అర్హత: 10th, Age: 30 to 60 M/F. ✆ 70758 68077, 85550 31867.

ముసలివారికి మంచాన ఉన్నవారికి 24 గం॥లు సేవలు చేయటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం+ వసతి+ జీతం. ✆ 91216 39596, 90630 10428.

కౌన్సిలర్స్ (స్త్రీలు): డిగ్రీ చదివి, మంచి వాక్చాతుర్యంతో కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. టీచర్స్: స్త్రీలు, Qul: B.Ed/D.Ed. చేసి 2 సం॥లు అనుభవం కలిగి ఉండాలి. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్: Qul: ఇంటర్/ డిగ్రీ, మార్కెటింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం + అలవెన్సులు ఇవ్వబడును. ఇంటర్వ్యూ: 16-8-17, 11 am to 4 pm. తేజ స్పీచ్ & హియరింగ్ క్లినిక్, బ్యాంక్ వీధి, అమలాపురం, ✆ 93911 32329.

FACULTY / TEACHERS

Wanted Teachers: To teach all Sub for I to V Class, Fluency in Eng must. GTLC EM School, Lalacheruvu, Rajahmundry, ✆ 98497 02543, 85002 64453.

Trained & Experienced Teachers for Primary English, High School Hindi, English & Social Studies. Cont: Prasad Public School, Opp: Raja Theatre, Municipal Colony, Rjy. Ph: 0883-2425567, 88858 88159.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు కావలెను Room+భోజనం, వసతి కలదు. ✆ 96429 30025/ 90303 20007/ 9248064121/ 8332970550

పురుషోత్తపట్నం (తూ॥గో॥), నారాయణపురం (ప॥గో॥)లలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. P.F. సౌకర్యం కలదు. జీతం: 9,200/-. ✆ 99898 96631, 99122 71881.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షే॥త్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. **3-57** పై॥
★ గోదావరి జోన్ రైతు ధర రూ. **3-57** పై॥

మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఏడీజీ సమావేశం రేపు

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని విధాన గౌతమి సమావేశ మందిరంలో ఈనెల 16న ఉదయం 10 గంటలకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్ కేఆర్‌బీహెచ్ ఎన్. చక్రవర్తి సమావేశం నిర్వహించనున్నారని కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. రెవెన్యూ శాఖలో సంస్కరణలపై సూచనలు, సలహాలు స్వీకరిస్తారని తెలిపారు. సంయుక్త కలెక్టర్, జేసీ-2, డీఆర్వో, ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు, సర్వేశాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. వీఆర్వో, వీఆర్ఏ విధుల పరిధి పునర్ వ్యవస్థీకరణ అంశాలను చర్చిస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ప్రతినిధులు కూడా హాజరై సూచనలు, సలహాలు ఇవ్వాలని, వాటిని స్వీకరిస్తారని తెలిపారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,500
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,500
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)


ఫారంరేటు	73-00
రిటైల్ లైవ్	87-00
డ్రెస్డ్	122-00
స్కిన్‌లెస్	144-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్	620	42 కౌంట్	380	63-70 కౌంట్	300
25 కౌంట్	520	43-45 కౌంట్	350	73-80 కౌంట్	280
30 కౌంట్	440	46-47 కౌంట్	340	83-90 కౌంట్	260
32 కౌంట్	420	50 కౌంట్	340	93-100 కౌంట్	240
40 కౌంట్	400	51-60 కౌంట్	320		

జిల్లాతో విడదీయని అనుబంధం



కళాతపస్వి కె.విశ్వనాథ్

'న్యూస్‌టుడే'తో కళాతపస్వి కె.విశ్వనాథ్

రాజమహేంద్రవరం సాంస్కృతికం: శంకరా...నాద శరీరా పరా అంటూ సంగీత స్వరాలు పలికించినా... అందెల రవళిది పదములదా అంటూ గజ్జెల గలగలలు వినిపించినా... సప్తపది అంతరార్థాన్ని సున్నితంగా వివరించినా... కళాభిమానాన్ని హృద్యంగా చిత్రించినా... అది కళాతపస్వికి మాత్రమే సాధ్యం. ముఖ్యంగా కళలకు పునరుజ్జీవం కలిగించిన 'శంకరాభరణం' చిత్రంతో తెలుగు సినీ చరిత్ర దశ, దిశా మార్చిన ఘనత కాశీనాథుని విశ్వనాథ్‌కే దక్కుతుందంటే అతిశయోక్తి కాదు. గోదావరి తీరంలో ఆయన తీసిన ఎన్నో చిత్రాలు విజయవంతంగా నిలిచాయి. 'శంకరాభరణం' చిత్రీకరణ అంతా గోదావరి ప్రాంతంలోనే జరగటం విశేషం. జిల్లాలోని ప్రకృతి సోయగాలు, పవిత్రమైన ఆలయాలు, అఖండ గోదావరి ఆయన చిత్రాల్లో ప్రత్యేకంగా కనిపిస్తాయి. రాజమహేంద్రవరంలో సోమవారం ఆయన 'న్యూస్‌టుడే'తో కొద్దిసేపు ముచ్చటించారు. జిల్లాతో తనకు విడదీయని అనుబంధం ఉందంటూ తన అనుభవాలను ఆయన వివరించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే...

అతిథితో కాసేపు....

మూగమనసులతో మొదలైన ప్రస్థానం

గోదావరి తీరంతో నాకు 'మూగమనసులు' చిత్రంతో అనుబంధం మొదలైంది. ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో వచ్చిన ఆ చిత్రానికి సెకెండ్ యూనిట్ డైరెక్టర్‌గా పనిచేశాను. తర్వాత కాలంలో అదృష్టవశాత్తూ వచ్చిన అవకాశాలను సద్వినియోగించుకుంటూ దర్శకునిగా రాణించగలిగాను. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా ప్రకృతి అందాలకు నిలయం. నేను తీసిన ప్రతీ చిత్రంలో కనీసం ఒక సన్నివేశమైనా గోదావరి తీరంలో తీసిందై ఉంటాయి. 'శంకరాభరణం' చిత్రంలో పూర్తిస్థాయిలో గోదావరి అందాలను చిత్రీకరించా. 'స్వాతిముత్యం' చిత్రంలో ఎక్కువ భాగం తొర్రేడు, కాతేరు, తదితర ప్రాంతాలతోపాటుగా పట్టిసీమ అందాలు, తంటికొండ ఆలయం కనిపిస్తాయి. 'శారద' చిత్రం కోసం ఏటిపట్టులోని ఇనుగంటివారి పేట గ్రామంలో షూటింగ్ చేశాం. శోభన్‌బాబుతో 'జీవితనౌక', 'జీవనజ్యోతి', మమ్ముట్టి నటించిన 'స్వాతికిరణం', కమలహాసన్‌తో 'స్వాతిముత్యం', చిన్న తారాగణంతో 'ప్రెసిడెంట్ పేరమ్మ' అనే చిత్రాన్ని సైతం ఈ ప్రాంతంలోనే చిత్రీకరించా. వీటితోపాటు 'సిరిసిరిమువ్వ', 'శుభసంకల్పం', 'శంకరాభరణం' హిందీ వెర్షన్ చిత్రాలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. గోదావరిని చూస్తుంటే మనసంతా హాయిగా ఉంటుంది. ఇక్కడ చిత్రీకరించిన ఏ సినిమా అయినా నిండుగా ఉంటుంది. గోదావరితో నాకున్న అనుబంధం విడదీయనిది... మరువలేనిది.

మరోచిత్రం ఉంటుందా ?

దర్శకత్వం చేయాలనే తపన, ఆరాటం రెండూ నాలో ఇంకా ఉన్నాయి. నా నుంచి మరో చిత్రం రావాలని ఒత్తిడి ఉంది. అయితే ఇప్పట్లో దానికోసం ఎలాంటి ఆలోచన లేదు. రాబోయే తరాలకు స్ఫూర్తి కావాలంటూ ఆత్మకథ రాయమని చాలా మంది అడిగారు. నా జీవితంలో అనుకోకుండా దర్శకుడిని అయ్యే అవకాశం సునాయాశంగా వచ్చేసింది. దీనికోసం నేను ఎలాంటి కష్టాలు పడలేదు. ఆత్మకథ రాయాలంటే అందులో ట్విస్ట్‌లు ఉండాలి. కథ రాయటం, తారలను ఎంచుకోవటం, దర్శకత్వం చేయటం, విజయం కావటం అన్నీ యాదృచ్ఛికంగా జరిగినవే.

అందరూ గురువుగా భావించేవారు

ఎందరో నూతన తారలతోపాటు అగ్రకథానాయకులు, కథానాయికలతో చిత్రాలు తీశాను. వారితో ఎప్పుడు ఎలాంటి విభేదాలు రాలేదు. అందరూ గురువుగా భావించి గౌరవించేవారు. నా ప్రతి విజయంలో అందరి సమష్టి కృషి ఉంది.

కళలకు పునరుజ్జీవం

భారతీయ కళలు ఎంతో ప్రాశస్త్యం కలిగినవని అనాదిగా వస్తున్నదే. అయినా శంకరాభరణం చిత్రం తర్వాత వాటికి పునరుజ్జీవం కలగటం శుభపరిణామం. ప్రతీ ఇంటా ఒక్కో గాయకుడు, కళాకారిణి తయారు కావటం, తల్లిదండ్రుల్లో తమ పిల్లలకు కళలను నేర్పించాలనే తపన కలగటం సంతోషంగా అనిపిస్తుంది. కళామతల్లికి సేవలందించటానికి మించింది ఇంకేమి ఉండదు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి కళా వెంకటరావు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారత స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం కాకినాడ గ్రామీణ మండలం, ఏపీఎస్పీ పటాలంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేశారు. కాకినాడ నగరపాలక సంస్థకు ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ వేడుకల వేదికను మార్చారు. ఇన్నాళ్లూ జిల్లాస్థాయి స్వాతంత్ర్య వేడుకలను కాకినాడలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించేవారు. ఈసారి మాత్రం మార్పు అనివార్యమైంది. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించటానికి సోమవారం ఏర్పాట్లు చేశారు. సంయుక్త కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వేదిక, శకటాలు, ప్రేక్షకులకు గ్యాలరీ వంటి సిద్ధం చేశారు. మంగళవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర విద్యుత్తు మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కిమిడి కళావెంకటరావు ఏపీఎస్పీ పటాలంలోని మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఉదయం 9.10 గంటలకు త్రివిధ దళాల నుంచి ఆయన గౌరవ వందన స్వీకరిస్తారు. ఈ దళాలు సాంప్రదాయ కవాతు నిర్వహిస్తాయి. ఉదయం 9.30 గంటలకు ఇన్‌ఛార్జి మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఉదయం 10 గంటల నుంచి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధి, సంక్షేమంపై రూపొందించిన శకటాలను ప్రదర్శిస్తారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తారు. లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ చేస్తారు. ఉదయం 9 నుంచి 11 గంటల మధ్య ఈ వేడుకలు పూర్తిచేయటానికి ఏర్పాట్లు చేశారు.



మైదానాన్ని శుభ్రం చేస్తున్న ఏపీఎస్పీ బెటాలియన్ సిబ్బంది

మొక్కలతో స్వేచ్ఛా నినాదం



నర్సరీలో మొక్కలతో రూపొందించిన నినాదం

కడియం, న్యూస్‌టుడే: భారత దేశ 70వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కడియంలోని పల్ల వెంకన్న నర్సరీలో వివిధ రకాల మొక్కలతో స్వేచ్ఛా నినాదాన్ని రూపొందించారు. మహాత్ముని ఆకృతిని, శాంతికి చిహ్నమైన పావురాలను, జాతీయ జెండాను, 'హ్యాపీ ఫ్రీడమ్' అనే నినాదాన్ని రెండు రోజులపాటు శ్రమించి సుందరంగా తీర్చిదిద్దినట్టు నర్సరీ నిర్వాహకులు పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, గణపతి, వెంకటేష్, వినయ్‌లు తెలిపారు. సందర్శకులు తిలకించేందుకు కొన్ని రోజులపాటు ఈ అలంకరణను ఉంచనున్నట్టు తెలిపారు.

చలనచిత్రాలు **తిరుమల** - నేనే రాజు నేనే మంత్రి, **వీర్‌కమల్**- లై, **ఆనంద్**- లై, **అంజని** - నక్షత్రం, **సంగీత్**- నేనే రాజు నేనే మంత్రి, **గీత్**- టాయిలెట్, **దేవీస్క్రీన్ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్క్రీన్ 2**- ఫిదా, **దేవీస్క్రీన్ 3**- గౌతమ్‌నంద, **శ్రీప్రియ**- జయ జానకి నాయక, **పద్మప్రియ** - జయ జానకి నాయక, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- జయ జానకి నాయక, **లక్ష్మి** - లై, **మయూరి** - లై, **సత్యగౌరి** - నిన్నుకోరి.

కాకినాడ నగరం

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1 కి ధర రూ.లలో)
టమోటా-48, వంకాయలు-30, బెండకాయలు-24, బీరకాయలు-24, దొండకాయలు-26, కాకరకాయలు-28, పచ్చిమిరప-42, 52, క్యాబేజీ-26, క్యారెట్-36, బీట్‌రూట్-32, చిక్కుడు-50, 90, గోరుచిక్కుడు-26, దోసకాయ-20, ఆనపకాయ-10, 12, ఉల్లి-28, 26, బంగాళా దుంపలు-11, 15, అల్లం-65.

నగర నాడి కాకినాడ 2017

6 భిన్నత్వంలో ఏకత్వం

ఇదీ ఆరో డివిజన్ ప్రత్యేకత

● డివిజన్ జనాభా 5,966, ● పురుషులు 2,921, ● మహిళలు 3,045 మంది
● ఓటర్లు 6,366, ● పురుషులు 3,085, ● మహిళలు 3,279, ● ఇతరులు ఇద్దరు

కాకినాడ నగరంలోని ఆరో డివిజన్‌కు ఓ ప్రాధాన్యత ఉంది. 19 చర్చిలు ఈ డివిజన్‌లో ఉండడంతో ప్రార్థనా మందిరాల ప్రాంతంగా దీనికి పేరుంది. ఈసారి ఈ స్థానం ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించారు. ఇక్కడి ఓటు బ్యాంకును ఓ ప్రత్యేక కులానికో లేదా మతానికో ఆపాదించే అవకాశం లేదు.

✤ **ప్రధాన ప్రాంతాలు:** నూకాలమ్మ మాన్యం, రెల్లిపేట, విముక్తి కాలనీ, రైతు బజారు ప్రాంతం, కలరా పాకలు, రేచర్లపేట పెద్ద బడి వెనుక రెల్లిపేట, డాల్ఫిన్ కాలనీ, పాండురంగ గుడి వీధి, పోర్టురైల్వే స్టేషన్

✤ **ఇదో ప్రత్యేకత:** ఈ డివిజన్‌లో హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల శ్మశాన వాటికలున్నాయి. మొత్తం నగరంలో కేవలం ఆరో డివిజన్‌కు మాత్రమే ఈ ప్రత్యేకత

✤ **ఆహ్లాద విడిది:** రేచర్లపేటలో ఇటీవల ప్రారంభించిన మున్సిపల్ పార్కు ఆహ్లాదాన్ని పంచుతోంది. పలు చిన్న పార్కులకు ఈ డివిజన్ నెలవు. చర్చిలతో పాటు ప్రముఖ పాండురంగ, వినాయక, కృష్ణ, రామాలయాలున్నాయి. పలు మసీదులూ ఉన్నాయి. డివిజన్‌లోని అనసూయమ్మ కాలనీలో మున్సిపల్ పాఠశాల ఉంది.

✤ **ఇవీ సమస్యలు:** ఈ ప్రాంతంలో పలు మురికివాడలున్నాయి. వాటిపై దృష్టి పెట్టి గృహాలు మంజూరు చేయాలని ఈ డివిజన్ వాసులు కోరుతున్నారు. పారిశుద్ధ్య వ్యవస్థ అధ్వానంగా ఉండడం స్థానికులకు ప్రధాన సమస్య. మంచినీటి సదుపాయమూ అంతంత మాత్రమే. మంచినీరు అందినా వాటి స్వచ్ఛత ఓ ప్రశ్నే. నిత్యం విద్యుత్తు కోతలతో ఈ ప్రాంతీయులు సతమతమవుతున్నారు. తమ సమస్యలను గమనించి పరిష్కరించే అభ్యర్థి కార్పొరేటర్‌గా ఎన్నుకుంటామని వీరంతా చెబుతున్నారు.



ఆరవ డివిజన్‌లో మున్సిపల్ పార్కు

– న్యూస్‌టుడే, బాలాజీ చెరువు(కాకినాడ)

7 డివిజన్ అవకాశాల వేదిక... ఉపాధి వీచిక

● జనాభా 5,966, ● పురుషులు 2,921, ● మహిళలు 3,045, ● ఓటర్లు 5,055
● పురుషులు 2,385, ● మహిళలు 2,629, ● ఇతరులు 41 మంది

కాకినాడ ఏడో డివిజన్ యువత, మహిళల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. ఇక్కడ ఎస్సీల ఓటు బ్యాంకే 80 శాతం పైనే ఉంది. అత్యధిక హిజ్రాలు ఓటర్లుగా నమోదైన డివిజన్ ఇదే. భూగర్భంలో డ్రైనేజీలు, విద్యుత్తు తీగలను ఏర్పాటుచేసేందుకు నగరపాలక సంస్థ ఇప్పటికే ఈ వార్డులో పరిశీలన చేపట్టింది.

✤ **ప్రధాన ప్రాంతాలు:** రేచర్లపేట, బర్మా కాలనీ, పోస్టల్ కాలనీ, ఇందిరా కాలనీ, శాంతినగర్, కొత్తకాకినాడలోని సగభాగం ఈ డివిజన్‌లోని ప్రాంతాలే.

✤ **ఇదో ప్రత్యేకత:** ఈ డివిజన్‌లోని రేచర్లపేటలో 140 ఏళ్ల క్రితం నిర్మించిన కోదండ రామాలయం ఉంది.

✤ **ఇవీ సౌకర్యాలు:** యువతకు దేహదారుఢ్యంలో శిక్షణకు ఇటీవలే నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఓ వ్యాయామశాలను నిర్మించారు. మంచినీటి శుద్ధికి కేంద్రం, డైనింగ్ హాల్, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఓ ప్రత్యేక గ్రంథాలయం ఈ డివిజన్లో ఏర్పాటుచేశారు. త్వరలో రూ.1.84 కోట్ల వ్యయంతో నిర్మించిన ఓ ఆట మైదానం ప్రారంభం కానుంది. మహిళలకు స్వయం ఉపాధి కోసం టైలరింగ్ శిక్షణ కేంద్రం ఉంది. ఈ కేంద్రంలో ఉచిత శిక్షణతో పాటు శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను ఇస్తారు. త్వరలోనే నిరుద్యోగులకు శిక్షణనిచ్చేందుకు ఓ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం కానుంది. రేచర్లపేటలో వృద్ధుల విశ్రాంతి భవనం, బర్మాకాలనీలో సామాజిక భవనం ఏర్పాటు ఈ డివిజన్‌లో కీలకమైనవి.

✤ **ఇవీ సమస్యలు:** డివిజన్‌లో మంచినీటి సమస్యతో సతమతమవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. మంచినీరు కొనుగోలు చేసుకుని తాగే పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఈ డివిజన్‌లో పాకలు ఎక్కువ.. ప్రభుత్వం పట్టాలివ్వాలని ప్రజలు కోరుతున్నారు. 40 ఏళ్లకు పైగా పాకలలో నివసిస్తున్నామని, గెలిచే అభ్యర్థి తమ జీవనాన్ని మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇక్కడ నివసిస్తున్న హిజ్రాలు తమకు ఇళ్లు కేటాయించాలని కోరుతున్నారు.



ఏడవ డివిజన్‌లో ఉన్న కోదండ రామాలయం

బరిలో భాజపా అభ్యర్థులు వీరే

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెదేపా-భాజపా పొత్తు నేపథ్యంలో సీట్ల సర్దుబాటు పూర్తయ్యింది. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు ఇప్పటికే తాము పోటీలో నిలిపిన అభ్యర్థులను ప్రకటించారు. అయిదు డివిజన్ల అభ్యర్థులను మాత్రం ప్రకటించక పోయేసరికి భాజపా అభ్యర్థుల ఎంపికపై అనేక ఊహాగానాలు సాగాయి. ఈ నేపథ్యంలో ఆదివారం పార్టీలో ఏళ్లతరబడి పనిచేస్తున్న వారికి సీట్లు కేటాయించ లేదంటూ నిరసన తెలియజేశారు. ఈ నేపథ్యంలో సోమవారం మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఎమ్మెల్యేలు పెనుమత్స విష్ణుకుమార్‌రాజు, ఆకుల సత్యనారాయణలు పార్టీ సీనియర్ నాయకులు పైడా కృష్ణమమోహన్ నివాసంలో చర్చలు ప్రారంభించారు. ఎట్టకేలకు పార్టీ అభ్యర్థుల జాబితాను రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి హరిబాబు ఆమోదంతో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు రాత్రి విడుదల చేశారు.

అభ్యర్థులు వీరే

తోట నాగలక్ష్మి(4వ డివిజన్), నల్లబిల్లి సుజాత(5వ డివిజన్), యెనిమిరెడ్డి మాలకొండయ్య (9వ డివిజన్), చిట్నీడి శ్రీనివాసు(29వ డివిజన్), కొండాబత్తుల ప్రసాదరావు(35వ డివిజన్), సాలగ్రామ లక్ష్మీప్రసన్న(36వ డివిజన్), బీర కృష్ణప్రియ(39వ డివిజన్), గోడి సత్యవతి(41వ డివిజన్), జి.పద్మ(47వ డివిజన్). అభ్యర్థులకు బి-ఫారం పత్రాలను అందజేశారు.

అభివృద్ధిలో పోదాం ముందుకు...

● సమాజానికి మేలు చేసే నాయకులు రావాలి
● సమస్యలపై అవగాహన ఉండాలి

ఆగస్టు 15... స్వాతంత్ర్య దినోత్సవం. ఎందరో మహానుభావులు దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. అలాంటి నాయకులు కావాలంటున్నారు నేటి తరం. చదువు, పరిజ్ఞానం, సమాజానికి సేవచేయాలన్న నాయకులు అవసరమంటున్నారు నగరవాసులు. ఎన్నుకునే నాయకుడు ఎలా ఉంటే అభివృద్ధిలో ముందుకెళ్తామన్నది ఇలా తమ అభిప్రాయాల ద్వారా వ్యక్తపరిచారు.

– న్యూస్‌టుడే, జగన్నాథపురం

తపనతో పోరాడాలి.. స్వామి




స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయ్యింది. ఈ తరుణంలో దేశాభివృద్ధిలో ఎక్కడ ఉన్నామన్నది ఒక్కసారి చూస్తే బాగుంటుంది. మనం ఎన్నుకున్న నాయకుడు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చూపిస్తున్నారంటే మనం చేసిన తప్పిదాల వల్లే అని గ్రహించిననాడే అభివృద్ధి చెందగలం.

నాయకుల్లో మార్పు రావాలి... సతీష్



నాటి నాయకులు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఇప్పుడు నాయకులు రాజకీయాల కోసం పోరాడుతున్నారు. అప్పటి నాయకులు దేశం అభివృద్ధి చెందడానికి కృషి చేశారు. ఇప్పుడు నాయకులు స్వలాభం కోసం మాత్రమే పోరాడుతున్నారు. దీనికి పూర్తిగా స్వస్తిపలకాలి. ప్రజల కోసం పోరాడుతున్న నాయకులు ముందుకురావాలి. ఇప్పుడున్న నాయకులు ప్రజల కోసం పోరాడితే చరిత్రలో మంచి వ్యక్తులుగా మిగిలిపోతారు. అలాంటి నాయకులు వస్తే బాగుంటుంది.

సంస్కృతిని పరిరక్షించాలి.... దుర్గారావు



ప్యాశ్చాత్య దేశాలు సైతం మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తున్నాయి. కానీ మన దేశంలో మాత్రం సంస్కృతి, సంప్రదాయాలు మరుగునపడుతున్నాయి. సుసపన్న దేశంగా ముందుకు వెళ్లాలంటే యువతే ప్రధాన పాత్ర పోషించాలి. అందుకు తగ్గట్టుగా యువకుల్లో చైతన్యం తీసుకురావల్సిన సమయమిది.

పరిపాలన విధానంలో మార్పు రావాలి... రాజుబాబు



పరిపాలనలో ఇతర దేశాలతో పోల్చితే మనం అభివృద్ధిలో వెనుకబడే ఉన్నాం. కొన్ని అంశాలలో ఇతర దేశాలతో పోటీపడలేకపోతున్నాం. ఈ విధానం మారాలంటే చదువు, సమస్యలపై పరిజ్ఞానం ఉన్న నాయకుడైతే బాగుంటుంది. పరిపాలనలో మార్పు తీసుకువచ్చే నాయకులు ముందుకు రావాలి. అప్పుడు మనం అభివృద్ధి చెందగలం.

మంచిచేసే నాయకుడు వస్తే బాగుంటుంది... రవి



ప్రజలను నుంచే మంచి నాయకుడు రావాలి. ఓటు విలువను తెలుసుకుని ప్రతీ ఒక్కరూ మంచి అనుకున్న నాయకుడికే వెయ్యాలి. అప్పుడే మనం అభివృద్ధి చెందగలం. నేటి యువత మద్యానికి బానిస కాకూడదు. యువతే అభివృద్ధిలో భాగం కావాలి. ప్రతీ ఒక్కరూ ఒక్కసారి ఆలోచిస్తే బాగుంటుంది.

పౌరుడు సమాజానికి ఆయువుపట్టు... సుబ్బారావు



నేడు పలువురు సామాజిక బాధ్యతలను పక్కన పెడుతున్నారు. మనకెందుకులే అని ప్రతీ విషయాన్ని చూసీచూడనట్టు ఉంటున్నారు. ఇలాంటి సమయంలోనే బాధ్యత కలిగిన యువకులు సమాజానికి చాలా అవసరం. కుటుంబ సమస్యలానే సమాజంలో సమస్యనూ పరిష్కరించే పౌరులు ఎన్నికల్లో ముందుకు వస్తే బాగుంటుంది.

కాకినాడ నగరం



కొండయ్యపాలెం రోడ్డులో కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొడుతున్న యువకులు

బాలకృష్ణయ్యా... సందడి నీదయ్యా...



గోపికలతో నృత్యం చేస్తున్న బాలకృష్ణుడు



గోపికల మధ్య శ్రీకృష్ణుడు

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నగరంలో సోమవారం ఉత్సాహభరితంగా జరిగాయి. పలుపాఠశాలలో విద్యార్థినులు గోపికలుగా, బాలలు కృష్ణుడి వేషధారణతో చేసిన అల్లరి అందరినీ ఆకట్టుకుంది. ఉట్టికొట్టే కార్యక్రమంలో బాలలు ఉత్సాహంగా పాల్గొన్నారు. శశికాంత్‌నగర్‌లోని భాష్యం, ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య పాఠశాలలు, శ్రీచైతన్య, గీతం పాఠశాల, శ్రీభాస్కర్, ఉషోదయ పాఠశాలలో జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు జన్మ వృత్తాంతం నుంచి దశావతారాలు, అర్జునుడికి శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్నాథపురం: జగన్నాథపురం ఎపెక్స్ స్కూల్లో చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణవేషధారణలతో ఆకట్టుకున్నారు. మిలీనియం పాఠశాల్లోనూ వేడుకలు నిర్వహించారు.



గోకులంలో కృష్ణుడిని దర్శించుకోటానికి వచ్చిన భక్తులు



గోపికల వేషధారణలో చిన్నారుల నృత్యం



వేడుకల్లో పాల్గొన్న భక్తులు

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

బాలాజీ చెరువు(కాకినాడ), న్యూస్‌టుడే: చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వైద్య ఆరోగ్య ఉద్యోగుల ఐక్య సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వి.రమణ, డి.ఎ.రత్నరాజులు ఓ ప్రకటన విడుదల చేశారు. విజయవాడలోని ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న 104 ఉద్యోగులకు సంఘం తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలన్నారు. ఉద్యోగులకు జీవో సంఖ్య 151 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వమే చంద్రన్న సంచార చికిత్సాలయాలను నిర్వహించాలని కోరారు. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే ఉద్యోగులు న్యాయపరమైన డిమాండ్ల సాకారానికి పలు ఉద్యోగాలు చేశారన్నారు. ప్రభుత్వం 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు.

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి: ఎస్టీయూ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ఆధీనం(పూల్)లో ఉన్న ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని ఎస్టీయూ కోరింది. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.సుబ్బరాజు, కేవీ శేఖర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదిగా డీఈవో పూల్‌లో ఉండి ఏజెన్సీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇటీవల కాలంలో మైదాన ప్రాంతానికి బదిలీ కోరుకున్నారన్నారు. రిలీవర్ లేరనే సాకుతో వీరిని విడుదల చేయటం లేదని సుబ్బరాజు, శేఖర్ పేర్కొన్నారు.

'మంజునాథ కమిషన్‌కు ఆర్పీఐ వ్యతిరేకం'

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మంజునాథ కమిషన్ ఏర్పాటును రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్పీఐ(ఏ) వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయినాపురపు సూర్యనారాయణ తెలిపారు. కాపు కులస్తులతో సహా అగ్ర కులాలల్లోని పేదలందరికీ 25 శాతం రిజర్వేషన్లు కల్పించేలా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని ఆర్పీఐ కోరుతోందన్నారు. ఈ మేరకు తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ప్రధాని నరేంద్ర మోదీని కోరారని సూర్యనారాయణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.



వృద్ధుడ్ని ఆసుపత్రికి తరలిస్తున్న 108 సిబ్బంది

ఎవరో ఈ వృద్ధుడు

తుని పట్టణం: తుని పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఓ వృద్ధుడు రెండ్రోజులుగా అక్కడే ఉంటూ తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో అతన్ని తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతడ్ని శనివారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు తీసుకువచ్చి వదిలి వెళ్లారని స్థానికులు చెబుతున్నారు. అతనికి స్థానికులు, అక్కడే ఉండే ఆర్టీసీ సిబ్బంది ఆహారం అందించారు. ఆదివారం రాత్రంతా అక్కడే ఉన్న వృద్ధుడు సోమవారం ఉదయం ఒక్కసారిగా అస్వస్థతకు గురై కిందపడ్డాడు. విషయం తెలుసుకున్న సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చెల్లారావు, స్థానిక వ్యాపారులు, సిబ్బంది అతనికి సపర్యలు చేసి ఆహారం అందించారు. అనంతరం 108కు సమాచారం అందించి అక్కడి నుంచి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే తన పేరు సత్యనారాయణరాజు అని, తనది తణుకు వద్ద కండవల్లి గ్రామమని, తనకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని చెబుతున్నాడు.

స్పృహ తప్పి పడిపోయిన యువతి ఆసుపత్రికి తరలింపు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం ప్రధాన రోడ్డులో సోమవారం సాయంత్రం స్పృహ తప్పి పడిపోయిన ఓ యువతిని (20) స్థానికులు యువకులు ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. రోడ్డుపై ఎవరో ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా స్పృహతప్పి పడిపోయిన ఆ యువతిని స్థానిక యువకులు ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. ఆమెది కత్తిపూడి గ్రామమని, తన పేరు పద్మ అని చెబుతోంది. తన సోదరి ఒక వివాహానికి అని రామచంద్రపురం తీసుకొచ్చి వదిలేసిందని తెలిపింది. మానసికంగా ఆరోగ్యం బాగాలేని ఆమె మాటలు పొంతన లేకుండా ఉన్నాయని డ్యూటీ డాక్టర్ ప్రసాద్ చెప్పారు. పోలీసులకు సమాచారం అందించానన్నారు. ఆమె బంధువులు ఎవరైనా ఉంటే రామచంద్రపురం పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మి, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్యూవర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC TTD
ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV
ఉదయం: 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

జీ తెలుగు
ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

స్టార్ మా
ఉదయం: 07-00 మహా భారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI
ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO
ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, రాత్రి: 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

బొప్పాయి సాగులో మెలకువలు

తక్కువ ఖర్చుతో రెండేళ్ల పాటు దిగుబడి నిచ్చే ఈ పండ్ల తోటల సాగుకు ప్రస్తుతం అనుకూల సమయమని టి.నరసాపురం ఉద్యాన అధికారిణి ఎం.రత్నమాల వివరించారు.

★ ముందుగా బొప్పాయి గింజలను ఎంపిక చేసుకుని పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి. చౌడు, రాతి, నీటి నిల్వలు ఉన్న భూములు సాగుకు పనికిరావు. ఇతర నేలల్లో ఎకరాకు వెయ్యి మొక్కలను రెండు మీటర్ల ఎడంతో నాటుకోవాలి. నాటడానికి 15 రోజుల ముందు 40 సెం.మీ. లోతు, వెడల్పు, పొడవు గల గుంతలను తీసుకోవాలి. తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రాముల అజోస్పిరిల్లమ్, 20 గ్రాముల ఫాస్ఫోబ్యాక్టీరియాలను వేసి కలిపి గుంత నింపాలి. 40 నుంచి 60 రోజుల వయసున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలను సాయంత్రం పూట నాటుకోవాలి.



మేలైన రకాలు

పూసా జెయింట్: ఈ రకానికి చెందిన పండు ఆకర్షణీయంగా ఉండి, పెద్ద సైజులో దృఢంగా ఉంటుంది. గాలివానలకు తట్టుకుంటాయి. కూరలకు ఉపయోగపడతాయి.

రెడ్‌లేడీ: ఇది తైవాన్ రకం. పండ్లు ఆకర్షణీయంగా, పెద్దవిగా ఉండి నారింజ రంగు గుజ్జు కలిగి తియ్యగా ఉండటంతో పాటు నిల్వ ఉంటాయి. దూర ప్రాంత రవాణాకు అనుకూలం. తెగుళ్లను తట్టుకోలేదు.

సన్‌రైజ్ సోలో: నారింజ రంగు గుజ్జు కలిగి దిగుబడి బాగుంటుంది.

నీటి యాజమాన్యం: మొక్క దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు. చిన్న మొక్కలకు రోజుకు రెండు లీటర్లు, పెద్ద మొక్కలకు కాలానుగుణంగా రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని అందించాలి.

ఆకుముడత తెగులు: ఇది వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడుచుకుని, కాయలు సహజ ఆకారం కోల్పోయి వంకరగా కాస్తాయి. కాయలు పక్వానికి రావు. దీని నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.

పాలసేకరణ: ఔషధాలకు ఉపయోగించే బొప్పాయి పాలను తీసేందుకు 70 నుంచి 90 రోజుల వయసు గల కాయకు పొడవునా నాలుగు వైపులా మూడు మి.మీ. లోతు ఉండేలా పదులైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల లోపు అలా చేయాలి. పాలను కొబ్బరి చిప్పలో లేదా అల్యూమినియం పాత్రలో సేకరించాలి. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం.

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో నాలుగు రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మన దేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్ మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారని, ఈ పంట సాగు వివరాలను వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగ ముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసి మైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.

★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

–న్యూస్‌టుడే, హేలహర్వి



ఘర్షణలో గాయపడిన వెన్నా చిట్టిబాబు, సత్యనారాయణ, బుచ్చిరాజు, చిట్టిబాబు, చక్రబ్బాయి, సరస్వతీరావు, బసా అప్పారావు, సతీష్, తాతాజీ

ఉత్తరకంచిలో కుటుంబాల మధ్య ఘర్షణ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రశాంతంగా ఉండే ఉత్తర కంచి గ్రామం సోమవారం ఉదయం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. రెండు కుటుంబాలు సినీ ఫక్కీలో ఘర్షణ పడ్డాయి. కత్తి, కొడవళ్లతో దాడి చేసుకొన్నారు. గ్రామంలోని వెన్నా, బస్సా కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని 108 వాహనం ద్వారా ప్రత్తిపాడు సీహెచ్‌సీకి తరలించారు. ముందు వెనుకగా దాడి ఎవరు చేసినా మునుపెన్నడూ లేని తీరుతో ఊరు నివ్వెరపోయింది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దగ్గర బంధువులైన వెన్నా, బస్సా కుటుంబాల మధ్య ఈ ఘర్షణ చోటు చేసుకొంది. బస్సా అప్పారావు కొడుకు గణేశ్ 2105 మేలో హత్యకు గురయ్యాడని, అందుకు వెన్నా కుటుంబీకులే కారణమని ప్రత్తిపాడు స్టేషన్లో కేసు నమోదైంది. అప్పట్నుంచి ఈ రెండు కుటుంబాలూ ఘర్షణకు దిగుతున్నాయి. స్థానికంగా పెద్దలు సర్దుబాటు చేస్తున్నారు. ఆదివారం రాత్రి మళ్లీ వివాదం జరగడం, చక్కదిద్దగా సోమవారం ఉదయం పొలం పనులకు వెళ్తున్న వెన్నా సరస్వతీరావుపై టీకొట్టు వద్ద దాడి జరిగింది. విషయం తెలుసుకొన్న అతని కుమారుడు వెన్నా శ్రీనుపైనా కొడవళ్లతో దాడి చేశారు. ఒక్కొక్కరుగా వచ్చిన వెన్నా వీరవెంకట సత్యనారాయణ, చిట్టిబాబు, సరస్వతీరావు అన్న చక్రబ్బాయి, చక్రబ్బాయి భార్య బుచ్చిరాజులపైనా దాడి చేశారు. బస్సా అప్పారావు, అతని కుమారులు సతీష్, తాతాజీలే తమపై కత్తులు, కొడవళ్లు, కర్రలతో దాడిచేసి చంపేయడానికి ప్రయత్నించారని వెన్నా కుటుంబీకులు చెబుతున్నారు. తమ కుటుంబాన్ని మట్టుబెట్టేందుకు ప్రయత్నిస్తే.. అడ్డుకోవడంలో గాయాలపాలయ్యామంటూ బస్సా కుటుంబం అంటోంది. ఈ ఘర్షణలో విచక్షణారహితంగానే దాడి జరిగిందని పోలీసులు చెబుతున్నారు. తీవ్రంగా గాయపడిన వెన్నా శ్రీను, చక్రబ్బాయి, బుచ్చిరాజు, సరస్వతీరావులను కాకినాడ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. రెండు కుటుంబాల ఫిర్యాదుపైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రత్తిపాడు తహసీల్దారు నాగమల్లేశ్వరరావు సీహెచ్‌సీలో క్షతగాత్రులను చూశారు. ఘటన వివరాలను నమోదు చేసుకొన్నారు. సీఐ శ్రీనివాసరావు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

కేంద్ర రైల్వే మంత్రికి ఎమ్మెల్సీ సోము వినతి

రాజమహేంద్రవరం నగరం: రాజమహేంద్రవరం రైల్వే ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు అందించాలని కోరుతూ ఎమ్మెల్సీ సోము వీర్రాజు సోమవారం కేంద్ర రైల్వే మంత్రి సురేష్‌ప్రభు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కు వినతిపత్రాలను పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో నిర్మించబోయే 4, 5 ప్లాట్ ఫారాలను తూర్పు రైల్వేబుకింగ్ కౌంటర్ వైపు నిర్మిస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కాకినాడ నుంచి సికింద్రాబాద్ వరకు జనసదరన్ రైలును నడపాలని, స్టేషన్‌లో పారిశుద్ధ్య నిర్వహణకు ఆధునిక యంత్రాలను వినియోగించాలని కోరారు.

కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సీనియర్ మండల వాణిజ్య అధికారి ఉమామహేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ రైలు(నెం. 07452) ఈనెల 24వ తేదీన కాచిగూడలో 18.45 గంటలకు బయలుదేరి నల్గొండ 21.05, మిర్యాలగూడ 21.32, గుంటూరు 00.45, విజయవాడ 01.50, కాకినాడ 05.40 గంటలకు చేరుతుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07453) ఈ నెల 27న కాకినాడలో 18.10 గంటలకు బయలుదేరి విజయవాడ 21.50, గుంటూరు 23.00, మిర్యాలగూడ 01.10, నల్గొండ 01.45, కాచిగూడ 05.00 గంటలకు వస్తుందని తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

అంతర్వేదిలో ఐఏఎస్ అధికారిణి పూజలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారిని ఐఏఎస్ అధికారిణి, పోలవరం పునరావసం సహాయ కార్యక్రమాల కమినరు రేఖరాణి సోమవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆమెకు అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారికి పూజలు చేశారు. వేదాశీర్వచనం పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కాంతులీనిన కలెక్టరేట్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా పరిపాలనా కేంద్రం కలెక్టరేట్ విద్యుత్తు దీపాల అలంకరణతో కాంతులీనుతోంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌ను ఇలా విద్యుత్తు దీపాలతో అలంకరించారు. కలెక్టరేట్‌లో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, కాకినాడ నగరంలోని ప్రధాన కూడళ్లను విద్యుత్తు దీపాలతో అలంకరించేవారు. ఈసారి ఎన్నికల నేపథ్యంలో విద్యుత్తు దీపాల అలంకరణ కలెక్టరేట్‌కు పరిమితం చేశారు.

విద్యుత్తు దీపాలతో విరాజిల్లుతున్న జిల్లా పరిపాలనా కేంద్రం (కలెక్టరేట్)





బురద నీటిలోనే ప్రెజర్‌మైన్ పైపుల పనులు చేస్తున్న కార్మికులు

ముహూర్తం నేడే

(మొదటి పేజీ తరువాయి) గండికోటకు వెళ్లే మర్గాలన్నీ పూర్తిగా బురదమయమై వాహనాలు వెళ్లేందుకు అవకాశం ఉండదు. వాతావరణం పొడిగా ఉండి వర్షం కురవకపోతే పర్యటన సాగే అవకాశం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాల్లో పోలీసు ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులు పరిశీలించారు. గండికోట్ట వద్ద ఏర్పాటు చేసిన డెలివరీ పాయింట్ వద్ద సుందరీకరణ పనులతో పాటు ఇతర వసతులను యుద్ధప్రాతిపదికన చేపడతున్నారు.

యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నాం

వర్షం వల్ల ఏర్పడిన అడ్డంకులను అధిగమించేందుకు యుద్ధప్రాతిపదికన పనుల నిర్వహణకు చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే ఒక మోటారును పరీక్షించాం. ౦ండో మోటారును మంగళవారం ఉదయానికి వినియోగంలోకి తెచ్చి రెండింటినీ ముఖ్యమంత్రితో ప్రారంభిస్తాం. ప్రెజర్‌మైన్ పైపుల్లోకి బురద నీరు చేరడంతో వెల్డింగ్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సాధ్యమైనంత మేర ముఖ్యమంత్రి వచ్చేలోగా ఆ పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తాం.

–సుగుణాకరరావు, ఎస్ఈ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ

వేడెక్కిన రాజకీయం

(మొదటి పేజీ తరువాయి) అభ్యర్థులను ఉపసంహరింపజేయడంలో నిమగ్నమయ్యారు. వివిధ రకాల సర్వేలను పరిగణనలోకి తీసుకున్న తెదేపా ఆదివారం 34 డివిజన్లకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇప్పటికే పార్టీ తరఫున 112 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వారిలో కొందరు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా మరికొందరు మొండికేస్తున్నారు. ఇప్పటి వరకు 16 డివిజన్లకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ పూర్తయిందని తెలుగుదేశం పార్టీకి సంబంధించి నగరపాలక సంస్థ ఎన్నికల పర్యవేక్షకునిగా ఉన్న ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి 'ఈనాడు'కు తెలిపారు. మిగిలిన డివిజన్లలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నానికి కొలిక్కి వస్తుందని ఆయన చెప్పారు. గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని 49వ డివిజన్‌పై ప్రతిష్టంభన నెలకొనగా దానిని ఓ సామాజిక వర్గానికి కేటాయిస్తూ సోమవారం నిర్ణయం తీసుకున్నారు. దీంతో మరో వర్గానికి సంబంధించిన వారు తమకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి వద్ద నిరసన వ్యక్తం మరోవైపు భాజపాకు కేటాయించిన తొమ్మిది డివిజన్లలో అభ్యర్థులను సోమవారం పార్టీ నేతలు ఖరారు చేశారు. పార్టీ తరఫున ఎన్నికలను పర్యవేక్షిస్తున్న మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆధ్వర్యంలో సోమవారం భాజపా సీనియర్ నేత పైడా కృష్ణమోహన్ నివాసంలో సోమవారం నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్లు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు.

వైకాపాలో ఖరారు కాని అభ్యర్థులు

వైకాపాలో అభ్యర్థుల ఖరారు సోమవారం కూడా కొలిక్కి రాలేదు. అభ్యర్థుల ఎంపికపై పార్టీ నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. సోమవారం ఉదయం నుంచి ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా రెండు వర్గాల మధ్య సీట్ల సర్దుబాటు నాయకులకు తలనొప్పిగా మారింది. వైకాపా ఎన్నికల కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్సీ పిల్లి సుబోష్‌చంద్రబోస్, జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, నేతలు ముత్తా గోపాలకృష్ణ, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నబాబు 'ఈనాడు'తో మాట్లాడుతూ సోమవారం రాత్రికి 90 శాతం స్థానాలను ఖరారు చేస్తామని తెలిపారు. నాలుగైదు డివిజన్లు తప్ప మిగిలిన వాటికి అభ్యర్థుల ఎంపికను సోమవారం రాత్రికి పూర్తి చేస్తామన్నారు.. వైకాపా తరఫున 48 డివిజన్లకు 122 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఎక్కువ మంది నామినేషన్లు వేయడంతో వారితో ఉపసంహరణ చేయించడం పార్టీ నేతలకు ఇబ్బందికరంగా మారింది. ఇక కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు వేసిన వారికి మంగళవారం పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో బీ-ఫారాలు అందించనున్నారు. అభ్యర్థిత్వాలు ఖరారు అయిన వారు సోమవారం ప్రచారాన్ని ప్రారంభించారు. నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాన్ని నిర్వహిస్తుండగా తెదేపా అభ్యర్థులు కూడా కొన్ని చోట్ల ప్రచారం సాగించారు.



జాతి పతాక ఎగరేశారు..

ఏ దేశమేగినా..
ఎందు కాలిడినా..
ఏ పీఠమెక్కినా.. ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి
భారతిని.. నిలుపరా
నీ జాతి నిండు గౌరవమూ..
అన్న రాయప్రోలు వారి
మాటను పునికిపుచ్చుకున్నారీ
యువత.. క్రీడా వేదికపై
విదేశాలలో భారత జాతీయ
పతాకాన్ని ఎగురవేసే
అవకాశాన్ని ప్రతిభతో
సొంతం చేసుకున్నారు.



ఒళ్లు పులకరించింది..

గత నెలలో శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ విద్యార్థి ఒలింపిక్ పోటీల్లో పాల్గొని జావలిన్ త్రోలో స్వర్ణం సాధించాను. పతకం అందుకునేప్పుడు గౌరవసూచకంగా మన జాతీయ జెండాను ఛాతీచాచి ప్రపంచానికి చూపాను. ఆ సమయంలో నా ఒళ్లు పులకరించిపోయింది. ఆటలో గెలుపొందడమే కాదు. . దేశానికి గౌరవం తెచ్చేందుకు ఎంచుకున్న రంగంలో విజయం సాధించడం ముఖ్యమని అప్పుడే అర్థమైంది. మరిన్ని అవకాశాలు పొందేందుకు మన పతాక స్ఫూర్తి నింపింది.

- నాగిరెడ్డి నవీన్, చెముడులంక, ఆలమూరు మండలం



ఆనంద భాష్పాలొచ్చాయి..

కుంగ్‌ఫూ పోటీల్లో పలు పతకాలు సాధించా. అంతర్జాతీయంగా నేపాల్‌లో జరిగిన విద్యార్థి ఒలింపిక్స్‌లో పాల్గొనే అవకాశం దక్కింది. 25 దేశాల క్రీడాకారులతో పోటీపడి రజత పతకం సాధించా. అదే సందర్భంలో జాతీయ పతాకాన్ని అంతర్జాతీయ వేదికపై ఎగురవేసే సందర్భంలో నా కళ్లనుంచి ఆనంద భాష్పాలొచ్చాయి. స్వర్ణపతకం సాధించి దేశ ప్రతిష్ఠను పెంచడమే నా లక్ష్యం.

- చెక్కపల్లి కిరణ్‌కుమార్, మడికి, ఆలమూరు




ఆనందానికి అవధుల్లేవు..



ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించగానే ఆనందానికి అవధులు లేవు. నన్ను ప్రోత్సహించిన అందరూ గుర్తుకొచ్చారు. అత్యున్నత స్థానానికి చేరాలని గురువులు చెబుతారు. అత్యున్నత శిఖరం అధిరోహించినప్పుడు.. జాతీయ జెండాను శిఖర స్థానంలో ఉంచినప్పుడు గర్వంగా అనిపించింది. దేశ గౌరవాన్ని పెంచేందుకు ఇలాంటి సాహసాలు మరింతగా చేయాలనుంది.

- కుంజా దుర్గారావు, కుంజవారిగూడెం,



కొత్త ప్రపంచాన్ని చూశా..



ఎవరెస్టు పైకి చేరుకోగానే కొత్త ప్రపంచంలో అడుగు పెట్టినట్లు అనిపించింది. జాతీయ పతాకాన్ని అక్కడ ఎగురవేసినప్పుడు విజయస్ఫూర్తి నన్ను ఆవహించింది. దేశ గౌరవాన్ని నిలిపే అవకాశం లభించినందుకు గర్వించా. అప్పటి వరకూ ఉన్న అలసట.. శిఖరం చేరుకున్నాక ఆ ఆనందంతో కొత్త శక్తిగా మారిపోయింది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు.

- దూబి భద్రయ్య, కొత్తపల్లి, చింతూరు మండలం

సేవాపథంలో మన సత్తా..



పామర్రు: దేశ సేవకు మన జిల్లానుంచి ఎంతో మంది ముందు వరుసలో ఉంటున్నారు. ముఖ్యంగా విద్యార్థి దశనుంచే సేవాభావాన్ని పెంపొందించేందుకు ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, భారత స్కౌట్స్ విభాగాలు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయి. ఏటా ఎన్‌సీసీ విభాగం నుంచి గణతంత్ర దినోత్సవం నాడు న్యూ దిల్లీలో జరిగే పరేడ్ కార్యక్రమాల్లో మన జిల్లా విద్యార్థులూ పాల్గొంటున్నారు. జిల్లాలో 60 పాఠశాలలు, 30 కళాశాలల్లో ఎన్‌సీసీ అమలవుతోంది. ఎన్‌సీసీలో ఒప్పందం ఉన్న 14 దేశాలకు మన జిల్లా విద్యార్థులు ఏటా ఏదో ఒక దేశానికి వెళుతుంటారు. ఈ ఏడాది మన జిల్లా నుంచి పి.రవి(6-ఏ) నావల్ గ్రూపు విద్యార్థి వెళ్లాడు. కాకినాడ ప్రభుత్వ కళాశాలలో ఎన్‌సీసీలో శిక్షణ పొందిన సుభాష్‌బాబు దిల్లీలో వైమానిక దళ ప్రధాన కార్యాలయంలో ఎయిర్‌స్టాఫ్ ప్రధాన సహాయకుడిగా కీలక పదవిలో ఉంటూ ఈ ఏడాది రాష్ట్రపతి నుంచి అత్యున్నత దేశ సేవా పురస్కారం కూడా తీసుకున్నారు. రామచంద్రపురం విద్యార్థిని అరుణ భారతి ఎన్‌సీసీలో కేడెట్ ప్యారాచూట్, ఆర్‌డీసీ తదితర శిబిరాలను పూర్తి చేసిన ఘనత సాధించింది. గత సంవత్సరం వాయు సైనిక్ శిబిరానికి కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాల నుంచి ధనుంజయ్, పవన్‌కల్యాణ్, సత్యనారాయణ, నాగేంద్రబాబు. తేజస్విని ఎంపికయ్యారు.

ఇక ఎన్‌ఎస్‌ఎస్ విషయానికొస్తే.. 47 కళాశాలల్లో ఉన్న బృందాలు జిల్లాలో జరిగే వివిధ ఉత్సవాలు, తిరునాళ్ల కార్యక్రమాల్లో యాత్రికులకు ఎన్నో సేవలు అందిస్తున్నాయి. గోదావరి మహా పుష్కరాల సమయంలో జిల్లానుంచి సుమారు 4,500 మంది ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు రాజమహేంద్రవరం, కోటిపల్లి, అంతర్వేది తదితర తీర్థయాత్రా స్థలాల్లో యాత్రికులుకు సేవలు చేశారు. ఆయా కళాశాలల ఆధ్వర్యంలో శిబిరాలప్పుడు గ్రామాల్లో వారం పాటు ఉండి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

జెండా.. సందేశమే నిండా..

ప్రియభారత జనయిత్రికి జోతలర్పించే శుభ ఘడియలివి. స్వతంత్ర భారతికి మంగళహారతులు పట్టే అమృత తరుణమిది. ఎందరో త్యాగధనుల పోరాట ఫలంగా మూడు రంగుల జెండాను ఎగురవేసి మనం అనుభవిస్తు న్న స్వేచ్ఛా.. స్వాతంత్ర్యాలకు పండుగ ఇది. ఈ రోజున జెండా ఎగరేయడానికి దేవాలయానికి వెళ్లినంత పవిత్రంగా వెళ్తాం.. పండుగలా నూతన వస్త్రాలు ధరిస్తాం. పుట్టిన రోజులా ఉత్సాహంగా ఉంటాం. వేడుకగా మిఠాయిలు తింటాం.. ప్రతి ఒక్కరం 'దేశం నాది' అని గర్వంగా చెప్పుకుంటాం. సామాజిక వేదికలెక్కి దేశభక్తితో నినదిస్తాం. మువ్వన్నెల జెండాను ప్రొఫైల్ చిత్రంగా అలంకరించుకొంటాం. గుండెపై జెండాను అతికించుకొని బడికో, కార్యాలయానికో, కార్యక్షేత్రానికో వెళ్లి శిరసెత్తి చూసేలా జాతీయ జెండాను ఎగురవేస్తాం. అది ఆకాశమార్గన రెపరెపలాడుతున్నప్పుడు.. పూలతో నేలను పలకరించినప్పుడు.. ఆ స్ఫూర్తి మన ఘన కీర్తి.

–న్యూస్‌టుడే, ప్రత్తిపాడు, అల్లవరం

గోదావరి పరవళ్లుగా దేశభక్తి అణువణువునా తొణికిసలాడుతూ తూర్పుతీరంలో ఉషోదయ కిరణాలు తిరంగ కాంతులై ప్రభవించే మన జిల్లాలో స్వాతంత్ర్యానికి పూర్వం.. ప్రస్తుతం అంతే ప్రాధాన్యత ఉంది.. కాటన్‌దొర తిరిగాడిన ఈ నేలలో శ్రమైక జీవనం స్ఫూర్తి నింపుతుండగా తనకోసమేకాక దేశంకోసం శ్రమించాలనే సందేశం నేడు యువతరం స్వీకరించాల్సిఉంది.

యువతరమా.. తరంగమై లేవాలి.. జిల్లాలో 15నుంచి 34 ఏళ్లలోపు 18 లక్షల మంది యువతరం ఉన్నట్లు గణాంకాలు చెబుతుండగా.. అంతా సామాజిక సైన్యంగా సేవలందించాల్సిన అవసరం ఉంది. స్వచ్ఛ సైనికుల్లా కదలాల్సిఉంది.

మానవ వనరుల్లో అగ్రభాగమై..

మానవ వనరుల్లో మన జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. దేశ, విదేశాల్లో ఏటా జిల్లా నుంచి సుమారు రెండు వేల మంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కీలక వ్యవహారాల్లో తమ ప్రతిభను కనబరుస్తున్నట్లు అంచనా. ఇస్రో అంతరిక్ష పరిశోధన సంస్థ, డీఆర్‌డీవో వంటి రక్షణ రంగాల్లోనూ జిల్లానుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారున్నారు. ఏటా ఇంజినీరింగ్, వివిధ డిగ్రీ కోర్సుల ద్వారా 26 వేల మంది కళాశాలల నుంచి బయటికి వస్తున్నారు. ఇక పీజీ తదితర కోర్సుల ద్వారా మరో 4 వేల మంది, వివిధ పరిశోధనల ద్వారా పీహెచ్‌డీలు చేస్తున్నవారు 80 మంది వరకు ఉంటున్నారు. అయితే నైపుణ్యాల్లో వెనుకబాటు వేధిస్తున్న సమస్య కాగా స్కిల్డ్, సెమీస్కిల్డ్ విభాగాల్లో అర్హులైనవారు ఉండికూడా అవకాశాలను అందుకోలేని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితి మారాల్సిఉంది.



దేశం మనది: అమలాపురం విద్యానిధి పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

మహిళాశక్తి.. మేల్కొలుపునకు యుక్తి..

మహిళలు అన్నిరంగాల్లోనూ పురోగతి సాధించాలన్న గాంధీ మహాత్ముని ఆశయం మేరకు రాజకీయ రిజర్వేషన్లలో 33 శాతం వాటాతో తమ శక్తిని చాటుతున్న మహిళలు సామాజిక, మేథో రంగాల్లో అంతే స్థాయిలో దూసుకుపోతున్నారు. జిల్లాలో 25 లక్షల మంది మహిళామణులు ఉండగా, వారిలో 960 మంది వరకు నియోజకవర్గం నుంచి గ్రామస్థాయి వరకు ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక గృహిణులుగా కుటుంబ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలో 84,619 స్వయంశక్తి సంఘాలుండగా సుమారు 8 లక్షల మంది మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. ఇక వైద్య, విద్య, పరిపాలన, తదితర రంగాల్లో తమదైన కీలకపాత్ర పోషిస్తున్నవారు 15 శాతం మంది తమ సేవలందిస్తున్నారు.

స్వచ్ఛతవైపు మన పయనమెలా..

గాంధీజీ కలలుగన్న స్వచ్ఛభారత్‌ను సాకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎనలేని కృషి చేస్తున్నాయి. ఈ తరుణంలో మనమేం చేస్తున్నామన్న ప్రశ్న వేసుకోవాలి. జిల్లాలో రోజుకి 2,450 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా.. అది ఆవాసాలకు దూరంగా చేర్చేందుకు సరైన రవాణా వ్యవస్థ, డంపింగ్‌యార్డులు కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ఇందులో 14.28లక్షల కుటుంబాల ద్వారా వెలువడే వ్యర్థాల్లో రోజుకి 3.80లక్షల కిలోల వరకు భూమిని విషపూరితంగా మార్చే పాలిథిన్, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలే అధికంగా కనిపిస్తున్నాయి. అందుకు మనం స్వీయ నియంత్రణ పాటించడంతోపాటు కాలుష్యం నుంచి తప్పించేందుకు చైతన్యవంతులవ్వాల్సిఉంది.

మహాత్ముడి రూపం..



అట్ట ముక్కలతో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రాన్ని వినూత్నంగా ఆవిష్కరించి మండపేటకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి కడియం చంద్రశేఖర్ పలువురి ప్రశంసలందుకుంటున్నాడు. ముఖ ఆకృతికి, కళ్ల జోడు, ముక్కు, నోరును సరిగ్గా కుదిరేలా రూపొందించాడు. దుస్తుల ఆకారం వచ్చేలా అట్టకు ముడతలు ఏర్పాటు చేశాడు. దీనిని తయారు చేసేందుకు రెండు రోజుల సమయం పట్టిందని చందు తెలిపాడు.

–న్యూస్‌టుడే, మండపేట

ఆవగింజపై ఒదిగిన దేశభక్తి





ఆవగింజపై త్రివర్ణ పతాకం, దానికి బాలుడు వందనం సమర్పిస్తున్నట్లు చిత్రించి, కొండంత దేశభక్తిని చాటుకొని అందరి ప్రశంసలు అందుకుంటున్నారు సూక్ష్మ కళాకారుడు ఖండవిల్లి విజయకుమార్. కపిలేశ్వరపురం మండలం వల్లూరుకు చెందిన విజయకుమార్ కె.గంగవరం మండలం సుందరపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర సహాయకుడిగా పనిచేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని తెల్ల ఆవగింజపై ఆయన జాతీయ జెండాను, దానికి వందనం సమర్పిస్తున్న విద్యార్థిని చిత్రీకరించారు. కేవలం 1.5 మి.మీ. పరిమాణంలో జాతీయ జెండాను చిత్రీకరించడానికి గంట సమయం పట్టిందన్నారు. గత ఏడాది బియ్యం గింజపై ఇదే విధంగా చిత్రీకరించానని ఆయన చెప్పారు. **– న్యూస్‌టుడే, పామర్రు**

తలెత్తుకుని జీవించాలని..

పతాక వందనం శిరసెత్తి గర్వంగా చేస్తాం. క్రమశిక్షణ, బాధ్యతాయుత జీవనంతో తలెత్తుకుని జీవిస్తామనే ప్రతిజ్ఞ అందులో ఉంది. వ్యక్తిగా, వ్యవస్థగా జాతికి తలవంపులు తేననే ప్రమాణమూ ఉంది. జాతి గౌరవాన్ని ఇనుమడింపజేసేలా నడక, నడత ఉండాలనే సందేశమూ ఇమిడి ఉంది. జెండాను వడివడిగా ఎగరేస్తాం. ముక్త కంఠంతో జాతీయగీతాన్ని ఆలపిస్తాం. ఐక్యంగా, సామరస్యంగా.. పురోగమిస్తామనే భావన ఇది. పతాకాన్ని సూర్యాస్తమయానికి ముందు అవరోహణం చేస్తూ నెమ్మదిగా దించుతాం. ఎంత ఎదిగినా ఒదిగి ఉంటామనే నమ్రత నేర్పుతుంది.

ఆ సుమాలు.. స్వేచ్ఛా పరిమళాలు..

జెండా ఎగురవేసేప్పుడు అందులో ఉంచిన పూలన్నీ నేలను తాకుతాయి. పౌరుడిగా చేసే ప్రయత్నాలు నేలపై గుభాళించాలని పిలుపునిస్తాయి. స్వేచ్ఛా ఊపిరిలో మనిషితత్వాన్నే ఆచరించమని చెబుతాయి. పూలమాదిరి పది మందికీ నచ్చేలా మెలగమని చాటుతాయి. తమలా పరిమళసహిత నిస్వార్థ జీవనాన్ని ఆచరించమంటాయి.

జాతికి 'వందనం'గా..

త్యాగానికి, శౌర్యానికి కాషాయరంగు.. శాంతికి చిహ్నంగా తెలుపు.. సస్యశ్యామలానికి గుర్తుగా ఆకుపచ్చ.. ధర్మాన్ని ప్రబోధించే అశోక చక్రం.. వెరసి మన పతాకం.. జాతి గౌరవ వాచకం. ఎగుర వేసిన వెంటనే శిరసెత్తి వందనం చేస్తాం..అరచేతిని ఆకాశానికి చూపుతూ వందనం చేస్తాం. ఇచ్చేటప్పుడు నేలను చూసే చేయి.. జెండాకు వందనం చేసేటపుడు అర చేతిని ఆకాశానికి చూపిస్తూ పతాక ప్రతీకలను కొనసాగించే నేర్పును అందించమని అర్థిస్తాం.

ప్లాస్టిక్ జెండాలు వద్దే వద్దు..

చేనేత వస్త్రమే జెండాగా వినియోగించాలి. ప్లాస్టిక్ వాడకూడదు. అది పర్యావరణ హితమూ కాదు. భూమిలో కరగక జాతి గౌరవానికి భంగపరచినట్టు అవుతుంది. నిబంధనలు అతిక్రమిస్తే శిక్షలు ఉన్నా.. జాతి గౌరవ సూచకమైన జెండాను పవిత్రంగా చూసుకోవడం పౌర విధి.

ఇష్టాన కాదు.. చట్టానుసారంగా..

ఔన్నత్యాన్ని చాటుతూనే పతాకాన్ని ప్రదర్శించాలి. ఎగురవేయాలి. జాతీయ గౌరవ చిహ్నాల పరిరక్షన చట్టం-1971 అదే నిర్దేశిస్తోంది. పతాక కొలతలకు 9 ప్రమాణాలు నిర్ణయించింది. 63x42 సెంటీమీటర్లు గరిష్ఠంగా.. 15x10 సెం.మీ. కనిష్ఠంగా జెండా కొలతలుండాలి. పొడవు వెడల్పులు 3:2 నిష్పత్తిలోనే ఉండాలి. కాషాయ రంగు పైభాగన ఉండేట్లు ఎగురవేయాలి. జెండాను అలంకరణ వస్తువుగా వాడకూడదు. సూర్యోదయం తర్వాత ఎగురవేయాలి. సూర్యాస్తమయానికి ముందే అవరోహణం చేయాలి.

కొబ్బరిబొండాంపై స్వేచ్ఛాభారత్



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని బిక్కవోలు ఉన్నత పాఠశాలకు చెందిన పీఈటీ యువరాజారెడ్డి కొబ్బరి బొండాంపై స్వేచ్ఛా భారతావనిని చిత్రీకరించారు. తమది శాంతికాముక దేశమని చాటేలా గాంధీజీ చిత్రాన్ని కొబ్బరిబొండాంపై చిత్రించారు. కొబ్బరిముచ్చెను జెండా స్థూపంగా మార్చారు.

-న్యూస్‌టుడే, బిక్కవోలు

గుడ్డు గుల్లపై జాతీయ నాయకులు



గుడ్డు గుల్లలపై స్వాంతత్ర్య సమరయోధులు, దేశ నాయకులు, ప్రముఖుల చిత్రాలు గీసి రామచంద్రపురం మండలం ఉండూరు గ్రామానికి చెందిన చిత్రకారుడు పెట్టా చిరంజీవి రావు తన దేశభక్తిని చాటుకున్నారు. ప్రస్తుతం కరప మండలం కూరాడ పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. 20 కోడిగుడ్డు గుల్లలపై వివిధ నాయకుల చిత్రాలను పెన్సిల్‌తో గీశారు. వీటిని అట్టతో తయారు చేసిన భారతదేశ పటానికి అతికించారు. గాంధీ, నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్, అంబేడ్కర్, భగత్‌సింగ్, సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం వంటి నాయకులు ఈయన గీసిన చిత్రాల్లో ఉన్నాయి.

-న్యూస్‌టుడే, ద్రాక్షారామ

మా మదిలో పదిలం.. మహాత్మా..



కాకినాడ(గాంధీనగర్): బాపూజీ మాటే. . బాటగా స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాటాలు సాగించిన ఎందరో మహానుభావులకు నిలయం కాకినాడ. అంతేకాదు.. స్వయంగా గాంధీ మహాత్ముడే రెండుసార్లు కాకినాడకు వచ్చారు. 1929లో గాంధీజీ రెండోసారి వచ్చినప్పుడు కాకినాడలో సేవాదళ్ శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన బసచేసిన చోటునే నేడు మనం ఎంతో పవిత్రమైన గాంధీభవన్ రూపంలో చూసుకుంటున్నాం. గాంధీజీ బసచేసిన ప్రాంతాన్ని పిఠాపురం మహారాజా అంగీకారంతో కొమండూరి శఠగోపాలచారి, తనికెళ్ల సత్యనారాయణమూర్తి కలిసి హరిజనోద్ధరణకు వసతి గృహంగా మార్చారు. ఆ క్రమంలో నాడు హరిజనులైన ఆడపిల్లలను ఇక్కడి వసతిగృహంలో ఉంచి ఉచిత భోజన సదుపాయం కల్పించి చదివించేవారు. 1950లో ఈ స్థలాన్ని కొనుగోలుచేసి అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ ప్రధాని పూసపాటి కుమారస్వామిరాజా చేతుల మీదుగా గాంధీభవన్‌ను ప్రారంభించారు. 1969లో తుపాను కారణంగా అది పడిపోతే తిరిగి పునరుద్ధరించారు.

అపురూప చిత్రాల వేదిక... గాంధీభవన్‌లో గాంధీజీ చిన్ననాటి నుంచీ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్ననాటి అపురూప నిశ్చల చిత్రాలను చూసి ఎవరైనా స్ఫూర్తి పొందాల్సిందే. ఎందుకంటే ఇక్కడ కనిపించే నిశ్చల చిత్రాలు దేశంలో మరెక్కడా చూడలేం. ఆనాడు గాంధీజీ కాకినాడ వచ్చి దేవాలయం వీధిలో పైడావారి ఇంటిపై నుంచి ప్రజలనుద్దేశించి ప్రసంగించిన అపురూప చిత్రరాజమూ ఇక్కడ ఉండడం విశేషం.

గాంధీజీ సాహిత్యం.. కాకినాడకే సొంతం.. గాంధీభవన్‌లోని గ్రంథాలయంలో అపురూప, అరుదైన వందకుపైగా గ్రంథాలున్నాయి. ఇవి కేవలం కేంద్ర ప్రభుత్వం వద్ద దిల్లీలోనూ, ఆ తర్వాత కాకినాడలోని గాంధీభవన్‌లో మాత్రమే ఉండడం ప్రత్యేకత. అందుకే మహాత్ముడిపై పరిశోధనలు చేసేవారు ఎందరో ఇక్కడికొచ్చి అరుదైన పుస్తకాల్లోని, మహాత్ముడి రచనల్లోని పలు అంశాలను చదువుతారు. విలువైన విషయాలు సేకరిస్తారు.

కస్తూర్బా ఆశ్రమం వేదికగా సేవా కార్యక్రమాలు

సీతానగరం: స్వాతంత్ర్యం పోరాట యోధులకు ఆశ్రయం కల్పించి, బ్రిటీష్ పాలకుల ఉక్కు పాదాల కింద వారంతా నలుగుతుంటే మహాత్ముడిని సందర్శిస్తే చాలు మా ప్రాణాలు పోయినా పర్వాలేదంటూ ఎదురు తిరిగిన ఏటిపట్టు ప్రాంతంలో ఆ జ్ఞాపకాలు ఇప్పటికీ పదిలంగా ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం స్థానిక కస్తూర్బా గాంధీ ఆశ్రమం ఎన్నో సేవలు అందిస్తూ వస్తోంది. సీతానగరంలో చారిత్రక ఆశ్రమంలో బాపూ కుటీరం అంటే ఎంతో పవిత్రమైన స్థలంగా అందరూ భావిస్తారు. స్వాంతంత్ర్య పోరాట సమయంలో 1929 మే నెలలో, 1933 డిసెంబరులో మహాత్మాగాంధీ, కస్తూర్బాగాంధీతో సహా ఇక్కడికి వచ్చి ఉద్యమకారుల్లో ఉత్సాహం నింపి వెళ్లారు. వారు కూర్చున్న ప్రదేశంలో కుటీరం నిర్మించి నిత్యం వారిని స్మరిస్తారు. అంతటి చరిత్ర కలిగిన బాపూ కుటీరం దశాబ్దాల తరబడి దుబ్బుగడ్డితో కప్పి ఉండేది. ఇటీవల విద్యుదాఘాతంతో దగ్ధమైంది. అసలే నిధుల లేమితో అల్లాడుతున్న సమయంలో కుటీరాన్ని పునరుద్ధరించడం ఆగమ్య గోచరంగా మారింది. బాపూ కుటీరం దగ్ధమైన విషయాన్ని పత్రికల్లో వచ్చిన వార్తల ద్వారా తెలుసుకుని చలించిన డాక్టర్ అడబాల మల్లికార్జునరావు తన సొంత ఖర్చుతో కుటీరాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేసేలా ముందుకొచ్చారు. సీతానగరం కస్తూర్బాగాంధీ ఆశ్రమంలోని ఆసుపత్రిలోనే తాను జన్మించానని, తన తల్లిదండ్రులు తనకు ఈ ఆశ్రమం ప్రాముఖ్యతను కూడా చెప్పేవారని మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. సీతానగరంలోనే జన్మించిన తాను ప్రస్తుతం రావులపాలెంలో ఉంటున్నానన్నారు. కుటీరం పునరుద్ధరించడం వల్ల ఈ ప్రదేశం భావితరాలకు చిహ్నంగా మారుతుందన్నారు. ఈ ఆగస్టు 15న బాపూకుటీరాన్ని పునఃప్రారంభిస్తామని ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల తెలిపారు.



సీతానగరంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో బాపూ కుటీరం

అల్లూరి నడయాడిన నేల.. కోరుతోంది అభివృద్ధి జాడ



అల్లూరి బస చేసినందుకు గుర్తుగా శంఖవరంలో యువత ఏర్పాటు చేసిన విగ్రహం

రౌతులపూడి: అల్లూరి సీతారామరాజు.. స్వాతంత్ర పోరాటంలో సాయుధ పంథా ఎంచుకుని ఆంగ్లేయులతో పోరాడిన యోధుడు. కొండలు, గుట్టలు, అడవుల్లో తిరుగుతూ గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ వారిలో చైతన్యం తీసుకురావాలనేదే నిత్యం ఆయన తపనగా ఉండేది. మన్యం వాసుల కష్టాలను కడతేర్చి, ఆంగ్లేయుల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచిన మన్యం వీరుడు.

జిల్లాలో 11 ఏజెన్సీ, 3 ఉపప్రణాళికా మండలాలున్నాయి. ఈ ప్రాంతమంతా అల్లూరి నడకతో పునీతమైందే. స్వాతంత్రం వచ్చి 70 వసంతాలు పూర్తయినా అల్లూరి ఎవరి కోసమైతే పోరాటం చేశారో.. వారంతా ఇప్పటికీ పలుచోట్ల అభివృద్ధికి దూరంగా ఉన్నారు. ఈ ప్రాంతాలన్నీ అల్లూరి స్ఫూర్తితో వనరులను సద్వినియోగం చేసుకోవాల్సిఉంది. అవకాశాలు, సాంకేతికతను అందిపుచ్చుకొని గిరిజన యువత నైపుణ్యాలను పెంచుకోవాల్సిఉంది. ఇప్పటికీ చాలాచోట్ల వైద్యసదుపాయాలు పొందాలంటే గిరిజనులు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతంలో నడచి వెళ్లాల్సిందే. రహదారి సౌకర్యం, ఆర్టీసీ బస్సులు, విద్యుత్తు సౌకర్యం వంటి మౌలిక సదుపాయాల్లేని పల్లెలు ఇప్పటికీ ఉన్నాయి. అభివృద్ధి.. ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యంగా పాలకులు, ప్రజాప్రతినిధులు మన్యాన్ని తీర్చిదిద్దేందుకు నేటి స్వాతంత్ర్య దినోత్సవం నుంచే మరిన్ని చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతం కోరుతోంది.

భిన్నత్వంలో ఏకత్వం.. భారతదేశం



-న్యూస్‌టుడే, ద్రాక్షారామ

కులం, మతం వేరైనా మనమంతా భారతీయులం అనే స్ఫూర్తితో రామచంద్రపురం మండలం హసనబాద జడ్పీ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు జి.శ్రీను చిత్రాన్ని గీశారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు ఒక్కో రంగు జెండాను పట్టుకోగా ఈ మూడు రంగులు కలిసి జాతీయ జెండాగా రూపొందినట్లు ఈ చిత్రం చెబుతోంది. అశోక చక్రం శాంతిపావురం మెడలో వేలాడుతున్నట్లుగా ఉన్న చిత్రం పలువురిని ఆకట్టుకొంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని ఈ చిత్రం చాటి చెప్పింది.

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్




ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– గాంధీజీ

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళ్తానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!


- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట



అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం
ఆగస్టు సంచికలో
bb@ramojifoundation.org
Cell: 80085 51844

చిలిపి ప్రశ్న



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం



ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

1 
2 
3 
4 
5 
6 
7 
8 
9 
10 
11 
12 
13 
14 
15 

జవాబులు: **బొమ్మల్లో ఏముంది:** 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11. Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn **దాగిన సందేశం:** INDEPENDENCE DAY **చిలిపిప్రశ్న:** కలిపి రాసినప్పుడు! **ఏమిటిది:** Get up and go

8 మంది నామపత్రాల ఉపసంహరణ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా మరో ఎనిమిది మంది సోమవారం తమ నామపత్రాలను ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా తెలిపారు. 14వ డివిజన్ నుంచి పంతాడి సత్తిబాబు, 17వ డివిజన్ నుంచి బడే గోవిందరావు, 33వ డివిజన్ నుంచి నీలంశెట్టి ఉషారాణి, 34వ డివిజన్ నుంచి పొంగ సత్య, షేక్ కరీమున్నీసా బేగం, 41వ డివిజన్ నుంచి కందూరి జగదీశ్వరి, 46వ డివిజన్ నుంచి కోరుమిల్లి శ్రీఅచ్యుతాంబ తమ నామపత్రాలను ఉప సంహరించుకున్నారు. మొత్తం 449 నామపత్రాలు దాఖలు కాగా, ఇప్పటికి 11 మంది ఉపసంహరించుకున్నారు. ఇంకా 438 మంది పోటీలో ఉన్నారు. బుధవారం వరకూ నామపత్రాల ఉపసంహరణకు గడువుంది.

వైకాపా అభ్యర్థుల ఖరారుకు ఎడతెగని కసరత్తు

ఎంపీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో నేతల సమాలోచనలు



కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీలో నిలిపే అభ్యర్థుల ఖరారుకు ఆ పార్టీ నేతలు ఎడతెగని కసరత్తు చేస్తున్నారు. సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణలు వైకాపా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, కాకినాడ పార్లమెంట్ ఇన్‌ఛార్జి చలమలశెట్టి సునీల్, కాకినాడ నగర నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్‌లతో ఉదయం నుంచి రాత్రి వరకూ అభ్యర్థుల ఎంపికకు చర్చోపచర్చలు నిర్వహించారు. దీంతో ఇప్పటికే వైకాపా నుంచి నామపత్రాలు దాఖలు చేసిన అభ్యర్థులు ఇక్కడికి చేరుకున్నారు. దీంతో హోటల్ వద్ద కోలాహలంగా మారింది. మొత్తం 48 డివిజన్లకు వైకాపా తమ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇప్పటికే తెదేపా, భాజపా తమ అభ్యర్థులను దాదాపుగా ఖరారు చేసింది. వీరికి బీ-ఫారాలు అందజేసే పనిలో ఆ పార్టీలు నిమగ్నమయ్యాయి. దీంతో వైకాపా తమ అభ్యర్థులను ఖరారు చేయటానికి పూర్తిస్థాయిలో కసరత్తు చేసింది. వైకాపాకు ఇద్దరు కో-ఆర్డినేటర్లు ఉన్నారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలో ఆరు డివిజన్లు ఉన్నాయి. ఈ నియోజకవర్గానికి వైకాపా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు. ముగ్గురు నేతల పరిధిలో 48 డివిజన్లకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. తెదేపా, భాజపాకు దీటుగా బలమైన అభ్యర్థులను బరిలో నిలపటానికి వైకాపా ప్రయత్నిస్తోంది. ఇంకా అభ్యర్థుల ఖరారు అంశంపైనే నేతలు కసరత్తు చేస్తున్నారు.


కాకినాడ ఓ హోటల్ వద్ద వైకాపా అభ్యర్థులు నిరీక్షణ

కళల కాణాచిలో సన్మానం...

పూర్వజన్మ సుకృతం

కాకినాడ ఆత్మీయ అభినందన సభలో కళాతపస్వి

గాంధీనగర్, జగన్నాథపురం(కాకినాడ), న్యూస్‌టుడే: కళల కాణాచి కాకినాడకు రావడం... అదీ ఆ సర్వేశ్వరుడికి ప్రీతికరమైన సోమవారం సన్మానం జరగడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని కళాతపస్వి, దాదాసాహెబ్ ఫాల్కే పురస్కార గ్రహీత కాశీనాథుని విశ్వనాథ్ అన్నారు. సరస్వతి సమన్వయ సమితి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కాకినాడ సూర్యకళామందిర ప్రాంగణంలో దర్శకుడు విశ్వనాథ్ ఆత్మీయ అభినందన విజయోత్సవసభ జరిగింది. కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రారంభించారు. చాడ శంకర ప్రసాద్ సభా నిర్వహణ చేపట్టారు. తొలుత సమన్వయ సమితి సభ్యుడు దంటు సూర్యారావు, ఇతరులు మాట్లాడారు.

విలువలు కలిగిన ఆణిముత్యం: చాగంటి

ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ వర్షం పడి భూమిలోంచి పుట్టిన మొక్కల్లాగానే మనిషి మనస్సులోని తడిని ఏర్పాటు చేయగలిగిందే కళని అన్నారు. కళ ఏ ఆర్ద్రతతో కలుగుతుందో... తద్వారా కలిగే ఉన్నత భావనే సంస్కృతిగా పిలుస్తారన్నారు. భారతదేశంలో ఏ కళను తీసుకున్నా అది ఉన్నతమైందన్నారు. కళాత్మక విలువలను పోషిస్తూ ఆర్ద్రత, విలువలను కలిగిన సినిమాలు తీసిన ఆణిముత్యం కె.విశ్వనాథ్ అన్నారు. పూజ చేసుకోవడం, పుస్తకం చూడటం ఎంత ఉపాసనో విశ్వనాథ్ చిత్రం చూడటం అలాంటిదేనన్నారు. శంకరాభరణం చిత్రంలోని సన్నివేశాలను వివరిస్తూ సహజత్వం తన చిత్ర సన్నివేశాల్లో ఎలా చూపారో వివరించిన తీరుతో సూర్యకళామందిరం కరతాళ ధ్వనులతో మారుమోగింది. మనిషి జీవితంలో పాటించాల్సిన విలువలను విశ్వనాథ్ తన చిత్ర సన్నివేశాల్లో చూపించారన్నారు. కార్యక్రమంలో భాగంగా కె.విశ్వనాథ్‌ను సరస్వతి గానసభ సౌజన్యంతో స్వర్ణ కంకణాన్ని చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా తొడిగారు.


కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు స్వర్ణకంకణం తొడుగుతున్న బాదం మాధవరావు, చాగంటి కోటేశ్వరరావు తదితరులు


కార్యక్రమంలో పాల్గొన్న నగరవాసులు

జ్ఞాపకాలను గుర్తుచేశారు

దర్శకుడు విశ్వనాథ్ మాట్లాడుతూ తన చిత్రాలపై చాగంటి కోటేశ్వరరావు విశ్లేషిస్తూ ప్రవచించడం తిరిగి నాటి జ్ఞాపకాలను తన మదిలో గుర్తుచేశాయన్నారు. చాగంటి గురువు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించేందుకు కాకినాడ వచ్చానన్నారు. కాకినాడంటే.. తనకు ఎనలేని అభిమానమన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వనాథ్‌ను సన్మానించి, సన్మానపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో ఏలేరు సస్యశ్యామలం

మంత్రి దేవినేని

పురుషోత్తపట్నం(సీతానగరం): ప్రతిష్ఠాత్మకంగా మొదటి దశ నిర్మాణం పూర్తిచేసుకున్న పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఏలేరుకు గోదావరి జలాలు మరికొద్ది గంటల్లోనే చేరనున్నాయని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్ద జరుగుతున్న పనులను పర్యవేక్షించేందుకు రాజానగరం శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్‌తో కలిసి ఆయన సోమవారం రాత్రి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు అందించేలా నిర్మించిన పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ఇప్పటికీ వ్యతిరేకిస్తూ ఎగతాళి చేసేవారికి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని చూస్తే నోటమాట రావట్లేదన్నారు. అనతి కాలంలోనే ఈ పథకాన్ని పూర్తిచేసి తూర్పు, విశాఖ జిల్లా వాసుల అవసరాలను తీర్చేలా ఏర్పాట్లు చేయడంతో నోటమాట రావడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చేపడుతున్న ఎత్తిపోతల పథకాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిరస్థాయిగా రైతుల గుండెల్లో నిలిచిపోతారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా సంకల్పబలంతోనే ముందుకెళ్తామన్నారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 10 మోటార్లు పూర్తిచేసి ఏలేరు, విశాఖ నగరాలకు 3,500 క్యూసెక్కుల నీరు చేరుస్తామన్నారు. రాష్ట్ర జలవనరులశాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ మాట్లాడుతూ ఏలేరు జలాశయానికి స్వయంసిద్ధంగా 12 టీఎంసీల నీరు లభిస్తుందని, పురుషోత్తపట్నం నుంచి మరో 12 టీఎంసీల నీటిని సరఫరా చేస్తే 24 టీఎంసీల సామర్థ్యంతో ఏలేరు నిండుతుందన్నారు. కార్యక్రమంలో ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు, ఎస్ఈ సుగుణాకరరావు, కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ విజయరామరాజు, శిక్షణ కలెక్టర్ ఆనంద్, డీఎస్పీ శ్రీనివాసరావు, నిర్మాణ సంస్థ ఉప ఛైర్మన్ రంగరాజన్ ఉన్నారు.


అధికారులతో చర్చిస్తు న్న మంత్రి దేవినేని, తదితరులు

కాకినాడలో కృష్ణాష్టమి వేడుకలు


కాకినాడ ఆనందభారతి మైదానంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహం


గోకులంలో అలంకరణ

గాంధీనగర్, జగన్నాథపురం: చిన్నారులను శ్రీకృష్ణ వేషధారణలతో అలకరించి తల్లిదండ్రులు మురిసిపోయారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఇస్కాన్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆశ్రమ్ పాఠశాల్లో శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు రాష్ట్రదేవాదాయశాఖ మంత్రి పి.మాణిక్యాలరావు చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది. ఇస్కాన్ కాకినాడ శాఖ ప్రతినిధి అనంతశేషదాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కీర్తనలు, కలాశాభిషేకం, వైభవ హారతి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని అందించారు. ఆనందభారతీ మైదానంలో ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 5రోజుల పాటు నిర్వహించనున్న శ్రీకృష్ణ పూజా కార్యక్రమాన్ని మంత్రి పి.మాణిక్యాలరావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రారంభించారు. కాకినాడ అశోక్ నగర్‌లో గోకులంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.


బాలగోపాలుడి చిద్విలాసం

పరమాత్మ స్మరణలోనే జీవన సాఫల్యం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కలియుగంలో పరమాత్మను స్మరించటం ద్వారానే ఆలోచనలు పవిత్రంగా ఉంటాయని ఇస్కాన్ అధ్యక్షుడు సత్యగోపీనాథ్ దాస్ అన్నారు. గౌతమఘాట్‌లోని ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం నుంచి విశేష పూజలు జరిగాయి. సాయంత్రం 5 గంటలకు ఇస్కాన్ స్వామీజీల పర్యవేక్షణలో విశ్వశాంతి యజ్ఞం నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనంలో భాగంగా సత్యగోపీనాథ్‌దాస్ మాట్లాడుతూ భగవంతుని సేవలో ఎవ్వరైతే ఉంటారో వారు సంతోషంగా జీవనం సాగిస్తారన్నారు. మానసిక ప్రశాంతతతో ప్రతిఒక్కరూ ఉండాలన్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంలో రాధాగోపీనాథుల ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి ఊరేగించారు. అనంతరం మందిరంలో గౌరహారతి, రాధాగోపీనాథులకు ఊంజలసేవ చేశారు. ఉత్సవాల సందర్భంగా ఇస్కాన్ మందిరం వద్ద అలంకరించిన అలిమేలుమంగా, పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆకారంలో విద్యుద్దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



ఇస్కాన్ మందిరంలో రాధాగోపీనాథులను దర్శించుకుంటున్న భక్తులు, (అంతరచిత్రం) విశేష అలంకరణలో రాధాగోపీనాథులు



జగ్గంపేటలో సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

ముఖ్యమంత్రి బహిరంగ సభకు ఏర్పాట్లు

జగ్గంపేట, న్యూస్‌టుడే: జగ్గంపేటలో ఈనెల 15న నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగసభ ఏర్పాట్లు దాదాపు ఒక కొలిక్కి వచ్చాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోయినప్పటికీ జిల్లాస్థాయి అధికారులు పనులు వేగవంతం చేశారు. సోమవారం సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే నెహ్రూ, జేసీ మల్లికార్జున, పోలీసు ఉన్నతాధికారులు, జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ పర్యవేక్షించారు. గోకవరం వైపు మార్గంలో విద్యుత్తు, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు.

కీచక గురువుకు రిమాండ్

కరప, న్యూస్‌టుడే: ప్రేమపేరుతో ఇంటర్ బాలికను వేధింపులకు గురిచేసిన పీఈటీ జావీద్ కరీముద్దీన్‌ను రిమాండ్‌కు తరలించారు. కరపమండలం అరట్లకట్ట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన కరీముద్దీన్ కాకినాడలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినిని ప్రేమిస్తున్నానంటూ వేధింపులకు గురిచేసేవాడు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు నిందితుడు కరీముద్దీన్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా 14రోజుల రిమాండ్ విధించినట్లు కరప ఎస్సై తెలిపారు.

ప్రాణాలు తీసిన సరదా

ఈతకు వెళ్లి మృత్యువాతపడ్డ ఇద్దరు విద్యార్థులు

ఇద్దరు మిత్రులు.. ఎంతో చలాకీగా ఉండేవారు. మేము బాగా చదివి ఉద్యోగాలు సాధించి మీకు కష్టాలు లేకుండా చేస్తామంటూ తల్లిదండ్రులకు చెబుతుంటే వారు మురిసిపోయేవారు. సోమవారం పాఠశాలకు సెలవు కావడంతో రోజంతా ఇంటి వద్ద ఉండి.. ట్యూషన్‌కు వెళ్లి వస్తామని ఇంట్లో చెప్పి బయలుదేరారు... బిడ్డలు తిరిగివచ్చేస్తారని ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు దుర్వార్త విని తల్లడిల్లిపోయారు.



సంఘటన స్థలంలో విద్యార్థుల మృతదేహాలు

వాకతిప్ప(కొత్తపల్లి), న్యూస్‌టుడే: సరదాగా కాలువలో ఈత కొడదామని వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన ఉప్పాడ కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు..మండలంలోని వాకతిప్ప గ్రామానికి చెందిన కొప్పిశెట్టి మోసే(15), పంపన దుర్గాబాను(15) అనే బాలురు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నారు. ప్రతి రోజు ప్రైవేటు తరగతులకు యండపల్లి గ్రామానికి వెళ్లేవారు. ఈ నేపథ్యంలో సోమవారం పాఠశాలకి సెలవు కావడంతో సాయంత్రం కొంచెం ముందుగానే ఇంటి నుంచి ట్యూషన్‌కి యండపల్లి వెళ్లారు. సమయం ఉండడంతో ఇద్దరు సమీపంలోని కాలువలో కాసేపు ఈత కొడదామని వెళ్లి లోతు గుర్తించలేక మునిగిపోయారు. ట్యూషన్ మొదలై చాలా సమయం అవుతున్నా ఇద్దరూ రాకపోవడంతో మిత్రులు వారిని వెతుకుతూ కాలువ వద్దకు వచ్చి చూసేసరికి దుస్తులు గట్టుపై ఉండి ఇద్దరూ కనిపించకపోవడంతో భయంతో కేకలు వేసి స్థానికులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న స్థానికులు, వాకతిప్ప గ్రామస్థులు వచ్చి కాలువలో గంటపాటు గాలించగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. విషయం తెలుసుకున్న కొత్తపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

శోకసంద్రంలో కుటుంబసభ్యులు

అమ్మా.. ట్యూషన్‌కి వెళ్లి వస్తామని చెప్పిన బిడ్డలు మృతిచెందిన విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. వాకతిప్ప గ్రామంలోని తహసీల్దార్ కాలనీకి చెందిన రమణమ్మ, నాగేశ్వరరావు దంపతుల కుమారుడు మోసే. ఒక్కగానొక్క కొడుకు కావడంతో అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. నేను మంచి ఉద్యోగం చేస్తాను... అప్పుడు మిమ్మల్ని కష్టపెట్టకుండా బాగా చూసుకుంటానని నా బిడ్డ చెప్పేవాడని అంటూ తల్లి రోదిస్తున్న తీరు చూపురులను కంటతడి పెట్టించింది.

ఎంతో చలాకీగా ఉండేవాడు

వాకతిప్ప గ్రామానికే చెందిన పంపన వీరభద్రరావు, పైడితల్లి దంపతుల ప్రథమ కుమారుడు దుర్గాబాను. ట్యూషన్‌కి వెళ్లి త్వరగా వచ్చేస్తానని ఇంట్లో చెప్పి ఇలా మమ్మల్ని వదిలివెళ్లిపోయాడంటూ తల్లిదండ్రులు విలపించారు. మంచి చదువులు చదివించి భవిష్యత్తు అందించాలనుకున్నాం, మగ్గం నేసేటప్పుడు చదువుకుంటూనే మాకు సాయంగా ఉండేవాడని విషాదంలో మునిగిపోయారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వర్మ పరామర్శించి, ఓదార్చారు.

ఎత్తిపోతల పథకం తనిఖీ విజయవంతం

పురుషోత్తపట్నం(సీతానగరం), న్యూస్‌టుడే: గోదావరి జలాలను ఏలేరుకు అనుసంధానం చేసే ప్రతిష్ఠాత్మకమైన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మొదటి మోటారుకు సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు డ్రైట్రయల్ రన్ నిర్వహించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఎస్ఈ ఎస్. సుగుణాకరరావు చేతుల మీదుగా ట్రయల్ రన్ వేశారు. మోటారు సక్రమంగా తిరగడంతో జలవనరుల శాఖతో పాటు నిర్మాణ సంస్థ ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ట్రయిల్‌రన్‌లో మోటారు పని తీరును మాత్రమే పరీక్షిస్తామని ఎస్ఈ సుగుణాకరరావు పేర్కొన్నారు. సాగునీరు విడుదల చేసే సమయంలో మరోసారి మోటారుకు డ్రైట్రయల్ నిర్వహించి, 30 నిమిషాల పనితీరును పరిశీలించాల్సి ఉందన్నారు. రెండు మోటార్లు తిరిగేందుకు పుష్కర-1 ఎత్తిపోతల పథకం నుంచి 10.4 మెగావాట్ల విద్యుత్తును తీసుకుంటున్నామన్నారు. అయితే రంపచోడవరం నుంచి వచ్చే ఈ విద్యుత్తు వల్ల సమస్యలు ఎదురవనుండడంతో ప్రత్యామ్నాయంగా మల్లయ్యపేట విద్యుత్తు ఉపకేంద్రం నుంచి కూడా సరఫరా వచ్చేలా ఏర్పాటు చేశామని ట్రాన్స్‌కో ఎస్ఈ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. రంపచోడవరం, మల్లయ్యపేట రెండు ఉపకేంద్రాల నుంచి వచ్చే విద్యుత్తు సరఫరా అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాణ సంస్థ ఉప ఛైర్మన్ రంగరాజన్, పీఎం సీతారామయ్య, మురళీ, ఏఈ ఎంవీఎస్. కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మోటారును పరిశీలిస్తున్న అధికారులు



మొదటి మోటారుకు డ్రైట్రయల్ రన్ ప్రారంభిస్తున్న జలవనరులశాఖ ఎస్ఈ సుగుణాకరరావు

పురుషోత్తపట్నం చేరిన రెండో మోటారు

సీతానగరం: పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి సంబంధించి రెండో మోటారు, బెల్‌మౌత్‌లను సోమవారం ఉదయం 8 గంటల సమయంలో పురుషోత్తపట్నం తీసుకెళ్లారు. భారీ వర్షం, విద్యుత్తు తీగలు అడ్డురావడంతో ఈ రెండు వాహనాలు 24 గంటలుగా సీతానగరం మండలంలోని రఘుదేవపురంలోనే నిలిచిపోయాయి. సోమవారం ఉదయం మండలంలో విద్యుత్తు సరఫరాను నిలిపివేసి రహదారికి అడ్డం వచ్చే విద్యుత్తు సర్వీసులను తప్పిస్తూ సిబ్బంది ఈ వాహనాలను తీసుకెళ్లి పురుషోత్తపట్నం ఏటి గట్టు రోడ్డుపై ఉంచారు. ఈ భారీ వాహనాలు వెళ్లే సమయంలో రెండు మూడు చోట్ల విద్యుత్తు సర్వీసులు దెబ్బతినడంతో ఏపీఈపీడీసీఎల్ వెంటనే వాటికి మరమ్మతులు నిర్వహించి సరఫరాను కూడా పునరుద్ధరించారు. మరో వైపు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్న పురుషోత్తపట్నం ఎత్తిపోతల వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో దానిని తొలగించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదివారం స్థానిక అధికారులను ఆదేశించారు. దాంతో సోమవారం యుద్ధ ప్రాతిపదికన మరో చోట పైలాన్ పనులు చేపట్టారు. ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారి చిట్టిబాబుతోపాటు శిక్షణ కలెక్టర్ ఆనంద్, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ విజయరామరాజు తదితరులు ఉదయం పైలాన్ వద్దకు వచ్చి అవసరమైన సూచనలు చేశారు.

ఈ పాపకు దిక్కెవరు?

ఖండ్రిగ(కొత్తపేట), న్యూస్‌టుడే: పుట్టుకతోనే మూగ, చెవిటి, నడవలేని స్థితిలో ఉన్న చిన్నారికి అమ్మనాన్న కనబడడం లేదు. వారి ఏం జరిగిందో తెలియదు. అమ్మానాన్నలు కనబడకపోవడం, తాతయ్య, నాన్నమ్మ, బంధువులు రోధిస్తుంటే ఆ పసిపాప ఏమీ అర్థంకాక తలకొట్టుకుంటోంది. అది చూసిన కన్నీరు పెట్టని వారు లేదు. ఆత్మహత్య చేసుకోవడానికి కాలువలో దూకి గల్లంతైన శ్రీనివాసు, భవాని కుటుంబంలో నెలకొన్న విషాద పరిస్థితి ఇది. కుటుంబ సభ్యులను ఓదార్చడానికి వచ్చిన బంధులు, గ్రామస్థులు ఆ పాప పరిస్థితి చూసి విలవిలలాడుతున్నారు. కొత్తపేట మండలం ఖండ్రిగ శివారు గుబ్బలవారిపాలేనికి చెందిన కముజు శ్రీనివాసు, భవాని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. వీరికి పుట్టుకతోనే దివ్యాంగురాలైన పాప జన్మించింది. వైద్యం చేయిస్తున్నా నయం కాకపోవడంతో తరచూ ఈ బిడ్డతో సహా చనిపోవాలని భార్యాభర్తలు ఇద్దరూ అనుకునే వారని శ్రీనివాసు తల్లిదండ్రులు చెబుతున్నారు. ఆదివారం సాయంత్రం ఓ వివాహానికి హాజరు కావడానికి వెళ్తూ పాపను కాలువ గట్టు మీద వదిలేసి, భార్యాభర్తలిద్దరూ కాలువలో దూకి గల్లంతయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ద్విచక్ర వాహనం మీద వెళ్తున్న భార్యాభర్తల మధ్య ఏం జరిగిందో తెలియని పరిస్థితుల్లో శ్రీనివాసు భార్య ముందు పంట కాలువలో దూకడం ద్విచక్రవాహనం మీద పాపను వదిలి భార్యను రక్షించేందుకు వెళ్తూ శ్రీనివాసు కూడా కాలువలో గల్లంతైనట్లు తెలుస్తోంది.



పాపను ఓదార్చుతున్న తాత

నాన్నమ్మ, తాతయ్యలే పాపకు ఆసరా..

కాలువలో దూకి గల్లంతైన శ్రీనివాసు ఒక ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అతని తండ్రి పీచు మిఠాయి అమ్ముకుంటూ జీవనం సాగిస్తుండగా, తల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం కాలువలో దూకి శ్రీనివాసు అతని భార్య గల్లంతు కావడంతో వారి నాలుగేళ్ల పాప పరిస్థితి ఏమిటని పలువురు కన్నీరు పెడుతున్నారు. అసలే పుట్టుకతోనే మూగ, చెవిటి, నడక సమస్యలున్నాయి. ఈ పరిస్థితుల్లో పాపను తన దారికి వదిలేసి భార్యభర్త ఇద్దరూ ఆత్మహత్యకు పూనుకోవడం అందరినీ కలచివేస్తోంది. తల్లిదండ్రులను పోగొట్టుకున్న ఆ చిన్నారిని చూసి బంధువులు, స్థానికులు చూసి కలత చెందడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. ప్రస్తుతం వృద్ధులైన నాన్నమ్మ, తాతయ్యలే ఆ పాపకు దిక్కయ్యారు.

గల్లంతైన భవానీ మృతదేహం లభ్యం..

ఆదివారం సాయంత్రం భార్యాభర్తలు కాలువలో దూకడం చూసిన స్థానికులు గమనించి, బంధువులకు సమాచారం అందించడంతో గ్రామస్థులు, పోలీసులు సంఘటన ప్రాంతానికి వచ్చి గాలించినా శ్రీనివాసు, భవానీ ఆచూకీ దొరకలేదు. సోమవారం ఉదయం నుంచి గ్రామస్థులు పంటకాలువలో గాలించగా రాకుర్తివారిపాలెం వద్ద భవానీ మృతదేహం లభ్యమైంది. శ్రీనివాసు ఆచూకీ ఇంకా తెలియరాలేదు. సాయంత్రం వరకు గ్రామస్థులు అంబాజీపేట మండలం నడిపూడి వరకు వెళ్లి పంటకాలువలో గాలించినా ఫలితం లేదని ఎస్ఐ డి.విజయ్‌కుమార్ తెలిపారు.



లభ్యమైన భవానీ మృతదేహం

ఒక్కగానొక్క కుమారుడు

పోస్టుమార్టం అనంతరం భవానీ మృతదేహాన్ని గ్రామానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు చేశారు. రాంబాబు దంపతులకు శ్రీనివాసు ఒక్కరే సంతానం కావడంతో తమకు వచ్చిన కష్టాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. తమ కుమారుడు, కోడలు తమన విడిచి వెళ్లినా వారిని పాపలో చూసుకుంటూ జీవిస్తామని రోధిస్తూ చెబుతున్నారు. మంగళవారం కూడా శ్రీనివాసు కోసం గ్రామస్థులు గాలింపు చర్యలు చేపట్టనున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే : సఖినేటిపల్లి లాకులకు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై పవన్ కుమార్ సోమవారం చెప్పిన వివరాల ప్రకారం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురానికి చెందిన నందిపూడి అగస్టీన్ ఈ ప్రమాదంలో మృతి చెందాడు, అగస్టీన్, టేకిశెట్టిపాలేనికి చెందిన బర్రే రాంబాబు, సిద్ధలక్ష్మి, ఏడాది వయస్సు ఉన్న ఆమె కుమార్తె ద్విచక్రవాహనం మీద సఖినేటిపల్లి నుంచి టేకిశెట్టిపాలెం వైపు వస్తూండగా ఎదురుగా వస్తున్న చిన్నకారు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. అగస్టీన్‌కు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. ఆయనతోపాటు వాహనంపై ప్రయాణిస్తున్న రాంబాబుకు కాలు విరిగిపోగా రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సిద్ధలక్ష్మి, ఆమె కుమార్తె స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సిద్ధలక్ష్మి కుమార్తెకు జ్వరంగా ఉండడంతో సఖినేటిపల్లిలోని చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు సోదరుడు రాంబాబుతో కలిసి బస్సు కోసం ఎదురు చూస్తుండగా అటుగా ద్విచక్రవాహనంపై వెళుతున్న అగస్టీన్ వారిని ఆసుపత్రికి తీసుకు వెళ్లాడు. వైద్యుడు లేకపోవడంతో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని ఎస్సై తెలిపారు. సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



స్వచ్ఛ ర్యాలీని ప్రారంభిస్తున్న పుదుచ్చేరి మంత్రి మల్లాడి

యానాంలో ఘనంగా స్వచ్ఛ భారత్ ర్యాలీ

యానాం, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్‌పై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యానాం విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం వద్ద పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ పరిశుభ్రత అన్నది పరిసరాలకు మాత్రమే పరిమితం కాదని, శారీరక, మానసిక శుభ్రత, నిష్కల్మషత్వం ఉన్నప్పుడే అనుకున్న పనులన్నీ సక్రమంగా నెరవేరుతాయన్నారు. .యానాం నియోజకవర్గంలో ఉండే పరిశుభ్రతతోనే ఈ ప్రాంతం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. ప్రధాని మోదీ ఆశిస్తున్న పరిశుభ్ర యానాంలో 2010లోనే సాధించి, ఉప రాష్ట్రపతి నుంచి కేంద్ర అవార్డు పొందామని గుర్తుచేశారు. ర్యాలీ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సాయ్ యానాం విభాగం ఇన్‌ఛార్జి రాయుడు స్వాగతం పలికారు. అనంతరం ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, పీఈటీలు చింతం రామకృష్ణ, పాము సత్యనారాయణ ప్రసంగించారు. కొత్త టీషర్టులు ధరించిన 500 మంది విద్యార్థులు నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీ చేశారు.

పట్టణాల వారీగా ఇసుక ధరలు

❑ జిల్లాస్థాయి కమిటీ నిర్ణయం ❑ అమలుకు కలెక్టర్ ఆదేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇసుక ధరలు పట్టణాల వారీగా నిర్ణయిస్తూ జిల్లాస్థాయి ఇసుక కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సోమవారం విడుదల చేశారు. జిల్లాలోని పట్టణాల వారీగా నిర్ణయించిన ధరలు అమలు చేయాలని ఆదేశాలిచ్చారు. ఇన్‌స్ట్రీమ్, ఓపెన్ రీచుల్లో ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఛార్జీలను నిర్ణయించారు. రీచ్‌ల నుంచి 10 కి.మీ లోపు , 10 కి.మీ దాటిన తరువాత ప్రతీ కిలో మీటరు ఇంత ధర చెల్లించాలని నిర్ణయించారు. ఓపెన్ రీచ్‌ల్లో ఇసుక తవ్వకం, లోడింగ్ యూనిట్‌కు రూ.175, ర్యాంపు నిర్వహణకు రూ.125 చొప్పున చెల్లించాలని నిర్ణయించారు. ఇన్‌స్ట్రీమ్ రీచుల్లో నది గర్భంలోంచి ఇసుక తీసి, బోటు ద్వారా బయటకు తెచ్చిన యూనిట్ ఇసుక లోడింగ్‌కు రూ.600 చొప్పున ధర నిర్ణయించారు. ఇన్‌స్ట్రీమ్ రీచ్‌లకు ర్యాంపు నిర్వహణ ఛార్జీలు లేవు. వీటి ప్రకారం రవాణా ఛార్జీలు కూడా నిర్ధారించారు. ట్రాక్టరు(ఒక యూనిట్) ఇసుక రవాణాకు 10 కి.మీ లోపు రూ.500, లారీ(రెండు యూనిట్లు) ఇసుక రవాణా ఛార్జీ రూ.700 చొప్పున నిర్ణయించారు. 10 కి.మీ దాటిన తరువాత ఒక్కో కిలోమీటరు ట్రాక్టర్‌కు రూ. 40, లారీకి రూ.70 చొప్పున నిర్ణయించారు. ధరలు ఇలా ఉండనున్నాయి.

ప్రాంతం	ట్రాక్టర్‌కు (ఇసుక ధర రూ.)	లారీకు
రాజమహేంద్రవరం	1,400	2,700
కాకినాడ	1,800	3,300
అమలాపురం	1,500	3,000
ముమ్మిడివరం	1,100	4,000
మండపేట	900	1,900
రామచంద్రపురం	1,100	2,300
రాజోలు	1,100	2,300
రావులపాలెం	800	1,600

లారీ ఇసుక కత్తిపూడిలో రూ.6,800, తునిలో రూ.8,200, పెద్దాపురంలో రూ.4,200, పిఠాపురంలో రూ.4,800 చొప్పున ఓపెన్, ఇన్‌స్ట్రీమ్ రీచ్‌ల నుంచి సరఫరా చేయాలని జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయించింది.

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

ముద్రగడ పద్మనాభం పిలుపు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: గేటువద్ద ఉన్న పోలీసులను నెట్టుకొని పాదయాత్రకు వెళ్లడం పెద్ద సమస్య కాదని, అది మంచి పద్ధతి కాదనే ఉద్దేశంతోనే సహనంతో నిరీక్షిస్తున్నట్లు మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు. సోమవారం ఉభయగోదావరి జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు, ఐకాస నాయకులతో ముద్రగడ సమావేశమయ్యారు. కాపుల్లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ, న్యాయవాద, వైద్య, విద్యార్థులు ఇలా అందరూ అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ప్రభుత్వంతో అమితుమీ తేల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పే మాయమాటలకు కాపులు మరోసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరన్నారు. 1993లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ 30ని ఆ తరువాత 1994లో వచ్చిన తెదేపా ప్రభుత్వం అమలు చేసి ఉంటే 20 ఏళ్లుగా కాపు యువకులు ఇన్ని ఉద్యోగాలు కోల్పోయి ఉండేవారు కాదన్నారు. కాపు ఐకాస రాష్ట్రకోకన్వీనరు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామగ్రామాన ఉద్యమాన్ని విస్తరింపజేసి దీనిలో అందరినీ భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐకాస రాష్ట్రనాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ముందుకొచ్చి విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఐకాస న్యాయవాద రాష్ట్రనాయకుడు ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ కాపు ఉద్యమాన్ని ఉపాధ్యాయులు, న్యాయవాదులు ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతు స్వామి, ఉభయ గోదావరి జిల్లాల కాపు ఉద్యోగుల సంఘం కన్వీనరు నాగిరెడ్డి శివప్రసాద్, తూర్పుగోదావరి జిల్లా కాపు ఉద్యోగుల సేవాసమితి జిల్లాప్రధాన కార్యదర్శి కనపర్తి నూకరాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోతంశెట్టి దొరబాబు, చిక్కం మైనర్‌బాబు, పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకుడు రావి శ్రీనివాస్, యాళ్లబండి పెద్దిరాజు, దివిశాల శ్రీనివాస్, అంబటి సత్యనారాయణ, ఇర్రంకి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కిర్లంపూడిలో కాపు సంఘాల నాయకులు, మహిళలతో కలిసి కంచాలపై గరిటెలతో కొడుతూ నిరసన వ్య క్తం చేస్తున్న మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం



కిర్లంపూడిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సినీనటి హేమ

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం

కాపులకు రిజర్వేషన్లు ఇవ్వాలంటూ మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని సినీనటి హేమ విమర్శించారు. సోమవారం కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభంను కలిశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉద్యమానికి తెరదించేలా రిజర్వేషన్ల అంశంపై తక్షణ కార్యాచరణ ప్రకటిస్తారని రాష్ట్రంలో కాపులు అందరూ ఎదురు చూశారని, కానీ ముఖ్యమంత్రి నిరాశపరిచారన్నారు. వచ్చే ఎన్నికలకు ముందు రిజర్వేషన్లు ప్రకటించి మరోమారు ముఖ్యమంత్రిని చేయాలంటూ చంద్రబాబు కాపులను కోరుతారేమోనంటూ హేమ ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లు ప్రకటించడానికి ఇంకా ఎన్నిరోజులు సమయం తీసుకుంటారంటూ ప్రశ్నించారు. మంజునాథ్ కమిషన్ నివేదికను వెంటనే తెప్పించుకుని అసెంబ్లీ సమావేశం ఏర్పాటుకు తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేటి ప్రకాష్, సూరత్ వీరవెంకట సత్యనారాయణ, ఎస్.కె.ఇబ్రహీం, కురుమెళ్ల చిన్న, మండపాక చలపతిరావు, చెక్కపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

వైద్యపరీక్ష కేంద్రాల సెలవుతో రోగుల ఇక్కట్లు

బాలాజీ చెరువు(కాకినాడ), న్యూస్‌టుడే కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)లో రోగులు వైద్య పరీక్షల కేంద్రం సెలవుతో సోమవారం ఇక్కట్లకు గురయ్యారు. సుదూరాల నుంచి వచ్చిన రోగులు.. కేంద్రం సెలవుపై తగిన సమాచారం లేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాధారణంగా ఏడో నెంబరు పరీక్ష కేంద్రం సెలవు దినాల్లో పనిచేయదు. అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతాయి. సోమవారం ఆసుపత్రికి వచ్చిన పలువురు రోగులు వైద్యులతో పరీక్షల రసీదులు రాయించుకొని పరీక్షలకు సిద్ధమయ్యారు. ఏడో నెంబరు వార్డు లేకపోవడంతో వారు 24 గంటల పరీక్షా కేంద్రాన్ని ఆశ్రయించారు. సెలవు సమయాల్లో అత్యవసర వైద్య పరీక్షలు మాత్రమే ఆ కేంద్రంలో కొనసాగుతాయి. అది తెలియని పలువురు రోగులు సాధారణ వైద్య పరీక్షల కోసం అక్కడికి వెళ్లగా వారిని అక్కడ సిబ్బంది తిరిగి పంపారు. బుధవారం రావాలంటూ సూచించారు. దీంతో పలువురు రోగులు నీరసంతోనే వెనుదిరిగారు. సెలవు వేళల్లో వైద్య పరీక్షలు ఎలా రాస్తారని ఆసుపత్రి వర్గాలను అడుగగా సెలవుల అనంతరం చేయించుకోవాలంటూ రోగులకు సూచించామని, అయినా పలువురు అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించే 24 గంటల కేంద్రాన్ని ఆశ్రయించారని పేర్కొన్నారు. అత్యవసర రోగులకు తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించి పంపిస్తున్నామన్నారు.



జి.జి.హెచ్.సెంటర్ లేబొరేటరీ విభాగం ఎదుట నిరీక్షిస్తున్న రోగులు



డీసీసీబీ ఛైర్మన్ రాజాకు కేకు తినిపిస్తున్న ఆర్థిక మంత్రి యనమల

ఘనంగా డీసీసీబీ ఛైర్మన్ జన్మదిన వేడుక

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) ఛైర్మన్ వరుపుల రాజా జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో ఆయన తన జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు. తర్వాత తిమ్మాపురంలోని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు క్యాంపు కార్యాలయంలో రాజా తన జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా యనమల సమక్షంలో ఆయన కేకు కోశారు. కార్యక్రమంలో శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి, తెదేపా జిల్లాపార్టీ కార్యాలయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డునపడ్డ కుటుంబం

ప్రమాదంలో యువకుడి మృతి

లావేరు, న్యూస్‌టుడే : జీవనోపాధికని వచ్చి ఇక్కడే స్థిరపడి పండ్ల వ్యాపారం నిర్వహించే సొంత ఆటోతోనే ప్రమాదానికి గురై మృతిచెందారు. లావేరు మండలం అప్పాపురం గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వెంకటాపురం గ్రామం నుంచి సుభద్రపురం కూడలి వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తు న్న కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్, పండ్ల వ్యాపారి గోపిశెట్టి లక్ష్మీనారాయణ(28) అక్కడికక్కడే మృతి చెందారు. లక్ష్మీనారాయణది స్వగ్రామం రాజమండ్రి కాగా శ్రీకాకుళంలో 20 ఏళ్లుగా ఉంటూ పండ్ల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వ్యాపారార్థం వెంకటాపురంలోని దుకాణాలకు పళ్లు విక్రయించి డబ్బులు వసూలు చేసుకొని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లక్ష్మీనారాయణకు రెండేళ్ల కిందటే వివాహం జరగ్గా అతనికి రెండు నెలలు కుమార్తె ఉంది. రాజమండ్రి నుంచి కుమార్తె , భార్య దుర్గను శ్రీకాకుళానికి తీసుకువచ్చేందుకు బుధవారమే ముహూర్తం నిర్ణయించగా ఇంతలో ప్రమాదం సంభవించడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఎస్.ఐ. రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు లక్ష్మీనారాయణ

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100
4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these


65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these



Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)


గోదావరి - ఏలేరు అనుసంధానం
రూ. 1650 కోట్లతో
పురుషోత్తపట్నం
ఎత్తిపోతల పథకం
తమ అమృత హస్తాలతో ప్రారంభోత్సవం చేయుటకు
విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గార్కి
మా హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు.
meil